

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


సర్వర్ డౌన్.. ప్రజలకు **ఇబ్బందులు.**




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 225 పేజీలు - 08 వెల - 05/- మంగళవారం 11-08-2026




# 2027 నాటికి భూముల రీసర్వే పూర్తి చేస్తాం

- ఏలూరు జిల్లా కలిదిండిలో 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమం
- కొత్త పట్టాదారు పాస్‌బుక్కులు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ రికార్డుల తప్పులను సరిదిద్దుతామని వెల్లడి
- బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్‌తో పటిష్ఠమైన భద్రతా ఫీచర్లతో కొత్త పాస్‌బుక్కులు
- రెవెన్యూ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ఏకైక ఎజెండా అని స్పష్టం

రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని, 2027 నాటికి భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి, ప్రభుత్వ అధికారిక చిహ్నంతో కూడిన పట్టాదారు పాస్‌బుక్కులను రైతులకు, భూ యజమానులకు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే తమ కూటమి ప్రభుత్వ ఏకైక ఎజెండా అని ఆయన పునరుద్ఘాటించారు. సోమవారం ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండిలో జరిగిన 'మీ భూమి--మీ హక్కు' పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లజర్ల దుర్గాభవాని అనే మహిళా రైతుకు అధికారిక చిహ్నంతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌బుక్‌ను అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

*అనంతరం జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజిన్ ప్రభుత్వం బుల్లెట్ వేగంతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందన్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులకు కేటాయించిన భూములను సెక్షన్ 22-ఏ పరిధిలో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే, తమ ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించి వారికి పట్టాలు అందించిందని గుర్తుచేశారు.*

**గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు**

2019-2024 మధ్య గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం రెవెన్యూ రికార్డులను తీవ్రంగా దెబ్బతీసిందని చంద్రబాబు ఆరోపించారు. భూములు, ఆస్తులను డిజిటల్‌గా 22-ఏ పరిధిలోకి తెచ్చి వివాదాలు సృష్టించారని మండిపడ్డారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూ సమస్యలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో భూ రికార్డులను శుభ్రపరిచి, క్రమబద్ధీకరించేందుకు 'రెవెన్యూ రికార్డ్స్ రిఫార్మ్స్ 2026'ను ప్రవేశపెట్టినట్లు వివరించారు.

**పటిష్ఠ భద్రతతో కొత్త పాస్‌బుక్కులు**

కొత్తగా జారీ చేస్తున్న పట్టాదారు పాస్‌బుక్కులలో కరెన్సీ నోట్లకు వినియోగించే

మిగతా 2లో

# వర్షాల కోసం

## వరుణ యాగం.. సతీసమేతంగా పాల్గొన్న సీఎం

**నాగార్జున సాగర్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతుల పూజలు**

- తెలంగాణలో వర్షాల కోసం ప్రభుత్వం మహా వరుణ యాగం
- ఎల్ నినో ప్రభావం, తగ్గిన జలమట్టాల నేపథ్యంలో ప్రత్యేక క్రతువు
- యాదగిరిగుట్ట పండితుల ఆధ్వర్యంలో 11 హోమగుండాలతో యాగం



రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, జలాశయాలు జలకళను సంతరించుకోవాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం సోమవారం 'మహా వరుణ యాగం' నిర్వహించింది. నాగార్జున సాగర్ సమీపంలోని కృష్ణా తీరంలో ఉన్న విజయ విహార్ వేదికగా ఈ క్రతువును శాస్త్రోక్తంగా జరిపించారు. యాగం ముగింపు సందర్భంగా నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ ఏడాది రుతుపవనాలు బలహీనంగా ఉండటం, ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో ప్రభుత్వం

మిగతాది 2లో

# విద్యార్థుల నిరసనలపై అమిత్ షా మాట్లాడతారు.. పార్లమెంట్‌లో కేంద్రం హామీ

- విద్యార్థులపై పోలీసుల చర్యపై పార్లమెంట్‌లో మాట్లాడనున్న అమిత్ షా
- ఈ అంశంపై పూర్తిస్థాయి చర్చకు సిద్ధమైనట్లు ప్రభుత్వం ప్రకటన
- ప్రతిపక్షాలు గందరగోళం చేయొద్దని రిజిజు విజ్ఞప్తి
- జూన్ 20న ఢిల్లీలో విద్యార్థుల నిరసన
- వారిపై పోలీసుల చర్యలను తీవ్రంగా తప్పుబట్టిన ప్రతిపక్షాలు



2

# మధ్యప్రదేశ్‌లో విషాదం.. వాగులో కొట్టుకుపోయిన వ్యాన్, 9 మంది జలసమాధి

- మధ్యప్రదేశ్‌లో పొంగిపొర్లుతున్న వాగులో వ్యాన్ కొట్టుకుపోయిన వైనం
- ఈ ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు సహా 9 మంది మృతి
- హెచ్చరికలను పట్టించుకోకుండా డ్రైవర్ ముందుకు వెళ్లడంతో ఘటన



2

మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాలో సోమవారం ఘోర విషాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ వ్యాన్

# 500 కొత్త 102 వాహనాలు.. తొలిదశలో 300 సిద్ధం



- తల్లీబిడ్డల భద్రతకు అత్యాధునిక '102' వాహనాలు.
- ఎయిర్‌బ్యాగులు, సీట్‌బెల్టులతో మరింత భద్రత.
- ఎమర్జెన్సీ కోసం ప్రత్యేక ఎస్ఓఎస్ బటన్ ఏర్పాటు.
- జీపీఎస్, నావిక్‌తో వాహనాల నిరంతర పర్యవేక్షణ.

అమరావతి, ఆగస్టు 10: తల్లులు, నవజాత శిశువుల సురక్షిత ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం '102 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలకు ఆధునిక సౌకర్యాలను కల్పిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో కొత్త వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. నూతన వాహనాల సేవలను ఆగస్టు 11న నరసరావుపేటలో వైద్య,

మిగతాది 2లో

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో రగడ!

- హన్మకొండ జిల్లా కమలాపూర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో ఉద్రిక్తత
- మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్‌తో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాగ్వాదం
- గత ప్రభుత్వంపై విమర్శలు చేయడంతో వేదికపైనే అభ్యంతరం తెలిపిన ఎమ్మెల్యే
- ప్రభుత్వ వేదికపై రాజకీయాలు వద్దంటూ మంత్రులకు హితవు

2



# ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు



**: పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభలో కేటీఆర్**

- దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డికి కేటీఆర్ నివాళి
- పెద్ది కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ
- ప్రజల హృదయాల్లో పెద్ది చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడిన కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో సోమవారం నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేటలో నిర్మించనున్న మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెట్టనున్నట్లు కేటీఆర్ కీలక ప్రకటన చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని అగ్రభాగాన నిలిచి నడిపించిన గొప్ప నాయకుడు పెద్ది అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, "ఎంతకాలం జీవించామన్నది ముఖ్యం కాదు, ఎలా జీవించామన్నదే ప్రధానం. పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక్క పర్యాయం ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసేలా పనిచేశారు" అని వ్యాఖ్యానించారు. ఆయన

మిగతాది 2లో

# ఝార్ఖండ్‌లో టెన్షన్.. బారికేడ్లు బద్దలుకొట్టిన విద్యార్థులు.. వాటర్ కేనన్‌ల ప్రయోగం

- ఝార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళన ఉద్రిక్తం
- బారికేడ్లు దాటి అసెంబ్లీ వైపు విద్యార్థుల మార్చ్
- అడ్డుకునేందుకు వాటర్ కేనన్లు ప్రయోగించిన పోలీసులు
- పేపర్ లీక్‌లపై సీబీఐ దర్యాప్తు కోరుతున్న విద్యార్థులు
- 13 పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్



2

ఉద్యోగ నియామక పరీక్షల్లో పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఝార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళన ఉద్రిక్తంగా మారింది. రాంచీలో అసెంబ్లీ వైపు వెళ్లేందుకు విద్యార్థులు బారికేడ్లను దాటడంతో పోలీసులు

# అమరవీరుల కుటుంబాలకు అండగా తెలంగాణ పోలీస్.. 'టీజీ-వీర్' ఆవిష్కరణ

పోర్టల్‌ను ఆవిష్కరించిన డీజీపీ సీవీ ఆనంద్



- ఆర్థిక సాయం, ఉద్యోగాలు, ప్లాట్ల సమస్యలపై ఫిర్యాదు చేసే అవకాశం
- వరంగల్‌లో 28 మంది అమరవీరుల కుటుంబాలతో డీజీపీ భేటీ

మిగతాది 2లో

# అమరవీరుల కుటుంబాలకు అండగా

# తెలంగాణ పోలీస్.. 'టీజీ-వీర్' ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు భరోసా కల్పించే దిశగా తెలంగాణ రాష్ట్ర పోలీసు విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. వారి సమస్యల తక్షణ పరిష్కారం కోసం 'టీజీ-వీర్' పేరుతో ప్రత్యేక గ్రీవెన్స్ పోర్టల్‌ను డీజీపీ సీవీ ఆనంద్ ఆదివారం ప్రారంభించారు. ఈ పోర్టల్ ద్వారా అమరవీరుల కుటుంబాలు తమకు అందాల్సిన ఆర్థిక సాయం, కారుణ్య నియామకాలు, నివేశన స్థలాల కేటాయింపు సహా ఇతర ప్రయోజనాలపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. అమరవీరుడి సర్వీసు వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, అందిన ప్రయోజనాలు, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులన్నీ ఒకేచోట లభ్యమవుతాయి. యూనిట్, రాష్ట్ర స్థాయిల్లోని ఉన్నతాధికారులు ఈ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటారు. జిల్లాల పర్యటనలో భాగంగా రెండో రోజు వరంగల్‌కు చేరుకున్న డీజీపీ సీవీ ఆనంద్.. మావోయిస్టుల పోరాటంలో అసువులు బాసిన 28 మంది పోలీసు కుటుంబ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి క్యూఆర్ కోడ్ ఆధారిత ఫ్యామిలీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా నేరుగా 'టీజీ-వీర్' పోర్టల్‌ను యాక్సెస్ చేయవచ్చు. ఎక్స్‌గ్రేషియా, ఆర్థిక సాయం, పెన్షన్ వంటి ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పలు కుటుంబాలు డీజీపీ దృష్టికి తీసుకెళ్లగా, వాటిని ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్‌ను డీజీపీ ఆదేశించారు. నక్సల్స్ ఉద్యమం ఉద్ధృతంగా ఉన్న కాలంలో తాను వరంగల్‌లోనే వృత్తి జీవితాన్ని ప్రారంభించానని ఈ సందర్భంగా డీజీపీ గుర్తుచేసుకున్నారు. ఎందరో పోలీసుల ప్రాణత్యాగాల పునాదులపైనే ఈ ప్రాంతంలో నేడు శాంతి నెలకొందని ఆయన పేర్కొన్నారు. అనంతరం, నిర్మాణ దశలో ఉన్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన భవనాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



----------------------------------------

# విద్యార్థుల నిరసనలపై అమిత్ షా మాట్లాడతారు..

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల చర్యలపై పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా సమాధానం ఇవ్వనున్నారు. ఈ అంశంపై ప్రభుత్వం పూర్తిస్థాయి చర్చకు సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సోమవారం ప్రకటించారు. దీంతో కొన్నిరోజులుగా కొనసాగుతున్న పార్లమెంట్ ప్రతిష్ఠంభనకు తెరపడే అవకాశం కనిపిస్తోంది.

విద్యార్థుల ఆందోళనకు సంబంధించిన అన్ని అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రిజిజు తెలిపారు. ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశానికీ ప్రభుత్వం సమాధానం ఇస్తుందని చెప్పారు. ముఖ్యంగా హోంమంత్రి అమిత్ షా సభలో ఈ అంశంపై స్పందిస్తారని స్పష్టం చేశారు. అయితే అమిత్ షా ప్రకటన సమయంలో ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించకూడదని రిజిజు కోరారు. హోంమంత్రి సమాధానాన్ని పూర్తిగా వినాలని సూచించారు. చర్చ మొదలైన తర్వాత ప్రతి అంశంపైనా విస్తృతంగా మాట్లాడవచ్చని చెప్పారు. జూన్ 20న ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల నిరసనపై పోలీసులు తీసుకున్న చర్యలను ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. విద్యార్థులపై పోలీసులు అతిగా వ్యవహరించారని ఆరోపిస్తున్నాయి. పెల్లెట్ గన్స్ వాడినట్లు వచ్చిన వార్తలపైనా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఈ చర్యలు అమిత్ షా ఆదేశాలతో జరిగాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అమిత్ షా నుంచి సమాధానం కోరుతూ ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ, రాజ్యసభలో వరుసగా నిరసనలు చేపడుతున్నారు. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే నినాదాలతో కార్యకలాపాలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. పార్లమెంట్ గేట్ల వద్ద కూడా ప్రతిపక్షాల నిరసనలు కొనసాగుతున్నాయి.

----------------------------------------

# ఝార్ఖండ్‌లో టెన్షన్.. బారికేడ్లు బద్దలుకొట్టిన విద్యార్థులు..

# వాటర్ కేనన్‌ల ప్రయోగం

అయినా కొందరు విద్యార్థులు నృత్యాలు చేస్తూ ముందుకు కదలడం వీడియోల్లో కనిపించింది. నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్‌లతో తమ భవిష్యత్తు దెబ్బతింటోందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ సోమవారం వేలాది మంది రాంచీకి తరలివచ్చారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి రైళ్లు, బస్సులు, ఇతర వాహనాల్లో రాజధానికి చేరుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి బయలుదేరే ముందు విద్యార్థి నేత దేవేంద్ర మహతో కీలక సూచన చేశారు. పోలీసులు అడ్డుకున్నప్పుడు వారితో వాగ్వాదానికి దిగొద్దని కోరారు. క్రమశిక్షణతో మరో మార్గం ద్వారా అసెంబ్లీకి చేరేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల మార్చ్ నేపథ్యంలో రాంచీలో పోలీసులు భారీగా మోహరించారు. ప్రధాన కూడళ్లు, కీలక ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు.



జిల్లా సరిహద్దులు, ప్రధాన రహదారులు, హైవేలపై బస్సులు, ప్రైవేటు వాహనాలను తనిఖీ చేశారు. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు. రాంచీలో చాలా పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించారు.

16 రోజులుగా ఆందోళన

ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఝార్ఖండ్ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ నిర్వహించిన నియామక పరీక్షల్లో పేపర్ లీక్‌లు, అక్రమాలు జరిగాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. 13 పరీక్షలను రద్దు చేసి సీబీఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంతో ఇప్పటికే ఆరు దఫాలుగా చర్చలు జరిగినా పరిష్కారం కాలేదు. తమ డిమాండ్లలో 98 శాతం అంగీకరించామని ప్రభుత్వం చెబుతోంది. అయితే 13 పరీక్షల్లో కేవలం మూడింటినే రద్దు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని విద్యార్థులు అంటున్నారు. ఆందోళనలో భాగంగా ఆరుగురు విద్యార్థులు నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు.

# 500 కొత్త 102 వాహనాలు.. తొలిదశలో 300 సిద్ధం

తొలిసారిగా అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో కొత్త వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. నూతన వాహనాల సేవలను ఆగస్టు 11న నరసరావుపేటలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 102 సేవల కోసం మొత్తం 500 వాహనాలను సమకూరుస్తుండగా, తొలిదశలో 300 వాహనాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. మిగిలిన 200 వాహనాలను త్వరలో సిద్ధం చేయనున్నారు. జిల్లాల్లో ప్రసవాల సంఖ్య ఆధారంగా వాహనాలను కేటాయించనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన వారికి ఉచిత సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన తల్లి, నవజాత శిశువును ఆసుపత్రి నుంచి ఇంటికి చేర్చే డ్రాప్‌బ్యాక్ సేవ పూర్తిగా ఉచితం. తల్లితో పాటు ఇద్దరు సహాయకులు ప్రయాణించవచ్చు. అధిక ప్రమాద గర్భిణులు, తీవ్ర రక్తహీనతతో రక్తమార్పిడి అవసరమైన వారికి ప్రత్యేక పికప్, డ్రాప్‌బ్యాక్ సేవలు అందించనున్నారు. 2025--26లో 102 సేవల ద్వారా 2,05,914 ప్రయాణాలు నిర్వహించారు. ఇందులో 1,65,093 ప్రసవానంతర డ్రాప్‌బ్యాక్ ప్రయాణాలు, 40,821 హైరిస్క్ గర్భిణుల రవాణా సేవలు ఉన్నాయి. 2026--27 ఆర్థిక సంవత్సరానికి 102 సేవల కోసం ప్రభుత్వం రూ.37.40 కోట్ల ప్రతిపాదిత బడ్జెట్‌ను కేటాయించింది. కొత్త వాహనాలు ఎయిర్ కండిషన్డ్ ఎస్‌యూవీ/ఎంయూవీ తరహాలో ఉంటాయి. గర్భిణులు, బాలింతలు సులభంగా ఎక్కేందుకు ప్రత్యేక ఫుట్‌రెస్టులు, హ్యాండ్‌రెయిల్స్ ఏర్పాటు చేశారు. వాహనాల్లో ఆరు ఎయిర్‌బ్యాగులు, వెనుక సీట్లకు సీట్‌బెల్టులు, రివర్స్ పార్కింగ్ సెన్సార్లు, చైల్డ్ లాక్ స్లైడింగ్ డోర్లు, ఏబీఎస్, ఈబీడీ, ఈఎస్‌పీ, స్పీడ్ అలర్ట్, అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేశారు. నవజాత శిశువులకు అనుకూలమైన ఉష్ణోగ్రత ఉండేలా ఏసీ వ్యవస్థను రూపొందించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమాచారం అందించేందుకు గర్భిణి కూర్చునే సీటు వద్ద ఎస్‌ఓఎస్ బటన్ ఏర్పాటు చేశారు. ఎస్‌ఓఎస్ బటన్ నొక్కగానే 102 కాల్‌సెంటర్‌కు సమాచారం చేరుతుంది. లైవ్ జీపీఎస్ ద్వారా వాహనం ఉన్న ప్రదేశాన్ని కంట్రోల్ సెంటర్‌కు పంపే అవకాశం ఉంటుంది. ఏఐఎస్--140 ప్రమాణాలకు అనుగుణంగా జీపీఎస్/వీఎల్‌టీడీ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. జీపీఎస్‌తో పాటు భారత ఉపగ్రహ నావిగేషన్ వ్యవస్థ 'నావిక్' ద్వారా ద్వంద్వ ఉపగ్రహ కవరేజీ లభిస్తుంది. డ్యూయల్ సిమ్ 4జీ, నెట్‌వర్క్ లేని సమయంలో సమాచారాన్ని నిల్వ చేసే ఆఫ్‌లైన్ డేటా సదుపాయం, బ్యాకప్ బ్యాటరీ వంటి సౌకర్యాలను కూడా కల్పించారు. మొబైల్ ఛార్జింగ్ పోర్టులు, హ్యాండ్ శానిటైజర్, టిష్యూ పేపర్, స్టెయిన్‌లెస్ స్టీల్ డస్ట్‌బిన్, ఫస్ట్‌ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచారు. ప్రత్యేక ఆడియో వ్యవస్థ ద్వారా ప్రసవానంతర సంరక్షణ, నవజాత శిశు సంరక్షణ, తల్లిపాలు, పోషణ, టీకాలు, ప్రమాద సంకేతాలు, ఆరోగ్య జాగ్రత్తలపై ప్రభుత్వ సూచనలు వినిపించనున్నారు. డ్రైవర్ యాప్ మ్యాపింగ్, కాల్‌సెంటర్ అనుసంధానం, ఆర్‌సీహెచ్ ధ్రువీకరణలను ఐటీ వ్యవస్థలోకి తీసుకువచ్చారు. జీపీఎస్ ఆధారంగా అందుబాటులో ఉన్న వాహనాన్ని అవసరమైన ప్రాంతానికి కేటాయించడం, ప్రయాణాన్ని పర్యవేక్షించడం సులభం కానుంది. రాష్ట్రంలోని ఏ ఫోన్ నుంచైనా టోల్‌ఫ్రీ 102ను సంప్రదించవచ్చు.

# 2027 నాటికి భూముల రీసర్వే పూర్తి చేస్తాం: సీఎం చంద్రబాబు

నోట్లకు వినియోగించే తరహాలోనే పటిష్ఠమైన భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని సీఎం తెలిపారు. ఆస్తుల వివరాలను మార్చేందుకు వీలులేకుండా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని, దీనికి అదనంగా క్యూఆర్ కోడ్ వంటి సాంకేతిక భద్రతా ఫీచర్లను పొందుపరిచామన్నారు. రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహిస్తూ, వారి ఈ-కేవైసీ తీసుకున్నాకే గ్రామసభలు పెట్టి పారదర్శకంగా పాస్‌బుక్కులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 32.22 లక్షల పట్టాదారు పాస్‌బుక్కులు రైతులకు, భూ యజమానులకు అందజేశామని, రాబోయే ఏడు నెలల్లో 9,365 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 68.64 లక్షల పాస్‌బుక్కులు జారీ చేస్తామని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 41,000 ఎకరాలకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించడం ద్వారా 1.27 లక్షల మంది రైతులకు, పరిశ్రమలకు, ప్రజలకు లబ్ధి చేకూర్చామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిబంధనలు ఉల్లంఘిస్తే వారు సొంత పార్టీ వారైనా ఉపేక్షించేది లేదని గుంటూరు ఘటనను ఉదాహరణగా చూపిస్తూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేసి, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం సందర్శించారు.



# ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు

(మొదటి పేజీ తరువాయి)

అంత్యక్రియలకు పోటెత్తిన అశేష జనవాహిని, ప్రజల్లో ఆయనకు ఉన్న గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు. సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకునే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని ఈ సందర్భంగా కేటీఆర్ భరోసా ఇచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న సుదర్శన్ రెడ్డి, జులై 31న గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన గతంలో జడ్పీటీసీ సభ్యుడిగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సేవలందించడంతో పాటు, 2018-2023 మధ్య కాలంలో నర్సంపేట ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహించారు. కాగా, నిన్న ఆదివారం నాడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పెద్ది సుదర్శన్ రెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ క్రమంలో పార్టీ తరఫున ప్రకటించిన రూ. 2.25 కోట్ల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇందులో సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లల పేరున ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున, ఆయన తల్లి సంక్షేమం కోసం రూ. 25 లక్షలను కేటాయించారు.

# వర్షాల కోసం వరుణ యాగం.. సతీసమేతంగా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది రుతుపవనాలు బలహీనంగా ఉండటం, ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో ప్రభుత్వం ఈ యాగానికి శ్రీకారం చుట్టింది. ఉదయం నుంచి సాగిన ఈ క్రతువులో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు కూడా పాల్గొన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన 108 మంది రుత్విక్కులు, వేద పండితుల పర్యవేక్షణలో 11 హోమ గుండాలతో ఈ యాగాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రస్తుతం నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.045 టీఎంసీలు కాగా, కేవలం 145.65 టీఎంసీల మేర మాత్రమే నీరు నిల్వ ఉంది. రిజర్వాయర్ గరిష్ఠ నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం ఇది సుమారు 518 అడుగుల వద్దే కొనసాగుతోంది. గత ఏడాది ఇదే సమయానికి జలాశయం నిండుకుండలా ఉందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి, కృష్ణా, గోదావరి నదులు పరవళ్లు తొక్కాలని, చెరువులు నిండి అన్నదాతల పంటలు పచ్చగా ఉండాలన్న సంకల్పంతో ఈ యాగం నిర్వహించినట్లు ప్రభుత్వం అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో రగడ

(మొదటి పేజీ తరువాయి)

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో సోమవారం నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. మంత్రుల ప్రసంగాలపై స్థానిక హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరుపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవంతో పాటు, లబ్ధిదారులకు పట్టాల పంపిణీ నిమిత్తం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం పనులను అసంపూర్తిగా వదిలేసిందని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి, లబ్ధిదారులకు ఇళ్లను అందిస్తోందని వారు పేర్కొన్నారు. మంత్రుల వ్యాఖ్యలపై అదే వేదికపై ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తక్షణమే స్పందించారు. ఈ ఇళ్లను నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వమని, మంత్రులు వాస్తవ విరుద్ధమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "అబద్ధాలు చెప్పవద్దు.. కేవలం నిజాలే మాట్లాడండి. ఇది రాజకీయాలు చేసే వేదిక కాదు, ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన చోటు" అని ఆయన పేర్కొన్నారు. అధికారిక ప్రభుత్వ కార్యక్రమంలో రాజకీయ విమర్శలు చేయడం సరికాదని మంత్రులపై ఆగ్రహం వెలిబుచ్చారు. ఈ క్రమంలో ఇరు పార్టీల కార్యకర్తలు, మద్దతుదారులు పరస్పరం నినాదాలు చేసుకోవడంతో అక్కడ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలను అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ద

# మధ్యప్రదేశ్‌లో విషాదం...

## వాగులో కొట్టుకుపోయిన వ్యాన్, 9 మంది జలసమాధి

(మొదటి పేజీ తరువాయి)

మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాలో సోమవారం ఘోర విషాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ వ్యాన్ ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వాగులో కొట్టుకుపోవడంతో ముగ్గురు చిన్నారులు, ఇద్దరు మహిళలు సహా తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు సురక్షితంగా ఈది ఒడ్డుకు చేరుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, దేవస్ జిల్లా ధన్‌సద్ గ్రామానికి చెందిన 11 మంది ప్రయాణికులు ఓ వ్యాన్‌లో కద్లవాడ్‌కు వెళుతున్నారు. పచోర్-సారంగ్‌పూర్ రహదారిపై పాడ్నా సమీపంలో ఉదయం 9:30 గంటల సమయంలో ఝిరి వాగు వద్దకు చేరుకున్నారు. భారీ వర్షాలకు వాగు ఉప్పొంగి రోడ్డుపై నుంచి ప్రవహిస్తోంది. వాగు దాటవద్దని స్థానిక గ్రామస్థులు, అధికారులు హెచ్చరించినా డ్రైవర్ వినిపించుకోలేదు. వ్యాన్‌ను ముందుకు నడపడంతో బలమైన నీటి ప్రవాహానికి అది కొట్టుకుపోయి క్షణాల్లో మునిగిపోయింది. సమాచారం అందుకున్న రాష్ట్ర విపత్తు స్పందన దళం ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో వ్యాన్‌ను బయటకు తీసింది. ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ ముఖేష్ సింగ్, మరో ప్రయాణికుడు హుకుమ్ సింగ్ ప్రాణాలతో బయటపడగా, వారిని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన చోట వంతెన నిర్మాణంలో ఉందని, దానిపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతోనే ఈ దుర్ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు పలుచోట్ల నదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి.

# తెలుగు అమ్మాయిలతో స్కెచ్..

ఢిల్లీ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న మూడు మోసపూరిత కాల్ సెంటర్లపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. బజాజ్ ఫైనాన్స్ పేరుతో రుణాలు ఇస్తామని నమ్మించి మోసాలకు పాల్పడుతున్న ఈ ముఠాకు సంబంధించి 22 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 21 మంది తెలుగు యువతులు, ఒక బ్యాంకు ఖాతాదారుడు ఉన్నారు. గత 18 నెలలుగా ఈ ముఠా చురుకుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బజాజ్ ఫైనాన్స్ ప్రతినిధులుగా ఫోన్లు చేసి, ఆకర్షణీయమైన రుణాలను ఆమోదించినట్లు నమ్మించేవారు. ఆ తర్వాత ప్రాసెసింగ్ ఫీజులు, వెరిఫికేషన్ చార్జీలు, డాక్యుమెంటేషన్, ఇన్సూరెన్స్ వంటి పేర్లతో బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసేవారు. ఈ మోసాలకు పాల్పడేందుకు నిర్వాహకులు ప్రత్యేకంగా తెలుగు మాట్లాడే యువతులనే నియమించుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. తెలంగాణలోని జగిత్యాల జిల్లా కోరుట్ల, హైదరాబాద్‌లోని సైదాబాద్, బోరబండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల నుంచి యువతులను టెలీకాలర్లుగా రిక్రూట్ చేసుకున్నారు. లలిత్ సింగ్, కుల్దీప్ సింగ్, అనిల్ అనే ముగ్గురు వ్యక్తులు ఢిల్లీలోని శివ మార్కెట్ కేంద్రంగా ఈ కాల్ సెంటర్లను నడిపిస్తున్నారని, ప్రస్తుతం వారు పరారీలో ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ ముఠాకు సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 22 సైబర్ క్రైమ్ కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఆపరేషన్ సందర్భంగా 23 మొబైల్ ఫోన్లు, రెండు బ్యాంకు పాస్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన యువతుల వయసు 20 నుంచి 42 ఏళ్ల మధ్య ఉంది. పరారీలో ఉన్న ప్రధాన సూత్రధారుల కోసం గాలింపు ముమ్మరం చేశామని, మనీ ట్రయల్‌పై దృష్టి సారించి మోసం పూర్తి స్థాయిని అంచనా వేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# సర్వర్ డౌన్.. ప్రజలకు ఇబ్బందులు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గంటల తరబడి నిరీక్షణ.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాలలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ప్రజలకు సర్వర్ సమస్య తీవ్ర ఇబ్బందులు కలిగించింది. తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ప్రజలు కార్యాలయానికి చేరుకున్నారు. అయితే సర్వర్ పనిచేయకపోవడంతో దరఖాస్తుల నమోదు, వివరాల పరిశీలన తదితర ప్రక్రియలు నిలిచిపోయాయి.

దీంతో ప్రజలు గంటల తరబడి కార్యాలయంలోనే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు, మహిళలు, రైతులు సైతం సర్వర్ కోసం నిరీక్షించాల్సి రావడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన వేదికలోనే సాంకేతిక సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడటం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వర్ సమస్యను వెంటనే పరిష్కరించి, ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు అధికారులను కోరారు.

## 4వ తరగతి ఉద్యోగుల కాలనీలో తాగునీటి ఎద్దడి

● శివాలయం వీధిలో మంచినీటికై మహిళల తీవ్ర అవస్థలు ●
మునిసిపల్ కమిషనర్ తక్షణమే స్పందించాలి: ● బీజేపీ అర్బన్-2 అధ్యక్షుడు ఊలిందకొండ రవి





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కల్లూరు అర్బన్-2 పరిధిలోని 19వ వార్డు, 4వ తరగతి ఉద్యోగుల కాలనీలోని శివాలయం వీధిలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. గత కొన్ని రోజులుగా నలాల ద్వారా తాగునీరు సరఫరా కాకపోవడంతో స్థానిక మహిళలు, ఇళ్లలోని నిత్యవసర అవసరాలకు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై స్పందించిన బీజేపీ నాయకులు సోమవారం మునిసిపల్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. బీజేపీ కల్లూరు అర్బన్-2 అధ్యక్షుడు ఊలిందకొండ రవి ఆధ్వర్యంలో పార్టీ నాయకుల బృందం మునిసిపల్ అధికారులను కలసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఊలిందకొండ రవి మాట్లాడుతూ.. కాలనీలో నీటి ఎద్దడితో నిత్యం మహిళలు కుళాయిల వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీవాసుల తాగునీటి అవస్థలను పరిగణనలోకి తీసుకుని, మునిసిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని, నిరంతర నీటి సరఫరా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి మధుతో పాటు పలువురు స్థానిక నాయకులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు: కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి అర్జీకి అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులకు పలు కీలక సూచనలు చేశారు: నాణ్యమైన ఎండార్స్‌మెంట్లు: అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్‌లు స్పష్టంగా, పూర్తి వివరాలతో ఉండాలి. సమస్యను ఏ విధంగా పరిష్కరించారనే అంశాన్ని స్పష్టంగా పేర్కొనాలి. కారణాల వెల్లడి: సాంకేతికంగా లేదా నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించడం సాధ్యం కాని సమస్యలకు గల కారణాలను వినతిదారులకు స్పష్టంగా వివరించాలి. 'రీ-ఓపెన్' కేసుల తగ్గింపు: పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న 'రీ-ఓపెన్', 'ఇంప్రాపర్ రెడ్రెసల్' కేసులను పూర్తిగా తగ్గించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. ఒకసారి పరిష్కరించిన సమస్య మళ్లీ ఉత్పన్నం కాకుండా అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించాలి. గడువులోగా సేవలందింపు: నిబంధనల పరిధిలో నిర్దేశిత గడువులోగా సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, శివ ప్రసాద్ రెడ్డితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యం: మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు

**'శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్' సమస్యలపై స్పందన**

**అర్ధాంతరంగా నిలిచిన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని కాలనీవాసుల విజ్ఞప్తి**

**సమస్యల పరిష్కారానికి అధికారులకు తక్షణ ఆదేశాలు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలోని శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ (కాలనీ) లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, కాలనీ సమగ్ర అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని నగర పాలక సంస్థ (మున్సిపల్) కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. సోమవారం కాలనీ ప్రతినిధులు కమిషనర్‌ను ఆయన కార్యాలయంలో నేరుగా కలసి, కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు తీవ్రమైన మౌలిక వసతుల సమస్యలపై వివరణాత్మక వినతిపత్రాన్ని అందజేశారు.

**వినతిపత్రంలోని ముఖ్యాంశాలు:**

డబ్ల్యూబీఎమ్ / బీఎమ్ రోడ్ల నిర్మాణం: కాలనీలో సగానికే నిలిచిపోయిన ఔదీవీ, దీవీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పునరుద్ధరించి, రాకపోకలకు ఇబ్బంది లేకుండా పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి. కొత్త ఇంటి నెంబర్ల కేటాయింపు: నూతనంగా నిర్మించుకున్న ఇళ్లకు సంబంధించి మున్సిపల్ పన్నులను వసూలు చేసి, తక్షణమే




అధికారిక ఇంటి నెంబర్లను మంజూరు చేయాలి. వీధి దీపాల (స్ట్రీట్ లైట్లు) ఏర్పాటు: కాలనీలో వీధి దీపాలు లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో తీవ్ర చీకటి అలముకుంటోందని, మహిళలు, పిల్లలు, వృద్ధులు బయటకు రావడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నందున వెంటనే నాణ్యమైన వీధి దీపాలను ఏర్పాటు చేయాలి. పార్కు స్థలాల సంరక్షణ: కాలనీకి కేటాయించిన పార్కు స్థలాలు ఆక్రమణల (కబ్జాల) బారిన పడకుండా మున్సిపల్ యంత్రాంగం వెంటనే రక్షణ కంచె (ఫెన్సింగ్) నిర్మించి సంరక్షించాలి.

**కమిషనర్ సానుకూల స్పందన:**

కాలనీవాసుల సమస్యలను శ్రద్ధగా ఆలకించిన కమిషనర్ చల్లా ఓబులేసు అత్యంత సానుకూలంగా స్పందించారు. అర్జీలో పేర్కొన్న సమస్యలపై తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, నివేదిక ఇవ్వాలని ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ మరియు ప్రజారోగ్య విభాగాధికారులను ఆదేశించారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించి, నివాసితుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు మధు, శ్రీనివాసులు, పి. నాగేంద్రుడు మరియు కాలనీ నివాసులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి: వైఎస్సార్‌సీపీ డిమాండ్

**● విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి**

**● కర్నూలులో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో డీఎస్సీ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, ఈ అంశంపై తక్షణమే సీబీఐ విచారణకు ఆదేశించాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేసింది. ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన



పదవికి రాజీనామా చేయాలని స్పష్టం చేసింది. డీఎస్సీ అక్రమాలు, నిరుద్యోగుల సమస్యలపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో కర్నూలులో నిర్వహించిన భారీ నిరసన ర్యాలీలో పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.వి. విజయ మనోహరి పాల్గొని ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలిఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. డీఎస్సీ ప్రక్రియపై అభ్యర్థుల్లో తీవ్రమైన అనుమానాలు నెలకొన్నాయని, వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి, బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటమాడకుండా వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించాలని, అభ్యర్థులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ తరఫున పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీ బుట్టా రేణుక, మాజీ మేయర్ బి.వి. రామయ్య, పార్టీ నాయకులు కటిక గౌతమ్, బాలు, అన్సార్ తదితరులతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభ్యర్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి తరానికి చాటేందుకే ఫోటో ఎగ్జిబిషన్

ఆగస్టు 11, 12 తేదీల్లో నంద్యాలలో 350 మంది సమరయోధుల అరుదైన చిత్ర ప్రదర్శన.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. భారత స్వాతంత్ర్య సాధన కోసం పోరాడి, త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను నేటి యువతరానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ , ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్--ఏపీ సంయుక్త ఆధ్వర్యంలో, ఎం బి టి ఫౌండేషన్ సహాయ సహకారాలతో ఆగస్టు 11, 12 తేదీల్లో ప్రత్యేక "భారత స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్" నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నంద్యాలలోని ఆర్ కే ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు రెండు రోజులపాటు ఈ ప్రదర్శన ప్రజలకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రముఖ చరిత్రకారులు జనాబ్ నసీర్ అహ్మద్ అనేక సంవత్సరాలపాటు ఎంతో శ్రమించి, వ్యయప్రయాసలకోర్చి సేకరించిన సుమారు 350 మంది భారత స్వాతంత్ర్య సమరయోధుల అరుదైన చిత్రాలు, వారి చారిత్రక వివరాలు ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని తెలిపారు.

భారత స్వాతంత్ర్యం ఏ ఒక్క వర్గం, మతం లేదా ప్రాంతానికి చెందిన పోరాట ఫలితం కాదని, దేశంలోని వివిధ వర్గాలకు చెందిన మహనీయుల పోరాటాలు, త్యాగాలు, బలిదానాల సమష్టి ఫలితమని నిర్వాహకులు పేర్కొన్నారు. వారి దేశభక్తి, త్యాగనిరతి, ఐక్యతా స్ఫూర్తి, జాతీయ సమైక్యతా భావాన్ని భావితరాలకు అందించడమే ఈ ప్రదర్శన ప్రధాన ఉద్దేశమన్నారు. యువతీ యువకులు, పాఠశాల--కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు, చరిత్రాభిమానులు, ప్రజలు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో ప్రదర్శనను సందర్శించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎన్ ఎం జె ఏ సి కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాది, గౌరవాధ్యక్షులు ఎస్. ముహమ్మద్ అబులైస్, ఎస్. అబ్దుల్ సమద్, సీపీఐ రాష్ట్ర నాయకులు బాబా ఫక్రుద్దీన్, ఎస్ డి పి ఐ జిల్లా అధ్యక్షులు ఎజాజ్ హుస్సేన్, జేఏసీ యూత్ జకీఉల్లా, వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు అన్సర్ బాషా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మస్తాన్, జేఏసీ గౌరవ సలహాదారు ఆతావుల్లా ఖాన్, ఎం డి టి ఫౌండేషన్ అబ్దుల్లా,కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ మెరిట్ లిస్ట్ ఎందుకు విడుదల చేయలేదు?:

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.



**☛నంద్యాలలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ.**

**☛మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రభుత్వ ఉద్యోగ నియామకాలన్నింటిలో మెరిట్ జాబితాను పారదర్శకంగా బయటపెట్టాలని, డీఎస్సీ--2025 ఉపాధ్యాయ నియామకాల్లో మెరిట్ లిస్ట్ ఎందుకు ప్రకటించలేదో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమాధానం చెప్పాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కు పిలుపు మేరకు డీఎస్సీ అక్రమాలు, నిరుద్యోగులకు జరిగిన అన్యాయంపై శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాలలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, యువజన విభాగం నాయకులు, డీఎస్సీ అభ్యర్థులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ ర్యాలీ, శిల్పా రవి రెడ్డి నివాసం నుండి ప్రారంభమై శ్రీనివాస్ సెంటర్‌లోని డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి ,మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర వైసీపీ సీఈసీ మెంబర్ మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, రాష్ట్ర వైసీపీ కౌన్సిల్ సభ్యులు రామలింగారెడ్డి, సాయినాథ్ రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి వైసీపీ నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతను, నిరుద్యోగులను దారుణంగా మోసం చేసిందని మండిపడ్డారు. డీఎస్సీ నియామకాలను నిజాయితీగా చేపట్టి ఉంటే మెరిట్ లిస్ట్ విడుదల చేయడానికి ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏంటని నిలదీశారు. “మా సవాల్‌ను స్వీకరించి మంత్రి నారా లోకేష్ తక్షణమే మెరిట్ లిస్ట్‌ను బహిర్గతం చేయాలి. స్పోర్ట్స్ కోటాలో ఏ ప్రాతిపదికన, ఏ మెరిట్ ప్రాకారం ఉద్యోగాలు కేటాయించారో స్పష్టం చేయాలి” అని డిమాండ్ చేశారు. కష్టపడి ఉద్యోగాలు సాధించిన ప్రతిభావంతులైన అభ్యర్థులను తాము తప్పుపట్టడం లేదని, వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నామని... కానీ పారదర్శకత లేకపోవడం వల్లే నిజమైన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. డీఎస్సీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం:**

**ఒకవైపు నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకుంటూ, మరోవైపు రైతులను కూడా కూటమి ప్రభుత్వం నట్టేట ముంచిందని శిల్పా రవి రెడ్డి విమర్శించారు. శ్రీశైలం ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ రైతుల అవసరాలకు విడుదల చేయకపోవడం దారుణమన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని ఎప్పుడు విడుదల చేస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కేవలం 10 శాతం మాత్రమే పూర్తి చేయాలని దానిని అలాగే వదిలేశారని, తక్షణమే పూర్తి చేసి రాయలసీమ రైతాంగాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.**

కార్యక్రమంలోరాష్ట్ర వైసిపి రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి, రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం సెక్రటరీ శశికలా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మా భున్నిసా, రాష్ట్ర ఎస్టి సెల్ సెక్రెటరీ శంకర్ నాయక్, ఎంపీపీలు శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమాన్, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, నంద్యాల జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, జిల్లా వైసీపీ మేధావుల సంఘం అధ్యక్షుడు





రసూల్ ఆజాద్ ,
నంద్యాల జిల్లా వైసీపీ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారు రవికుమార్, జిల్లా వైసీపీ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, జిల్లా వైసీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టీవీ రమణ,నంది రైతు సమైక్య అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి వైసీపీ నాయకులు ప్రహల్లాద రెడ్డి, జిల్లా వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, నంద్యాల మండలం వైసిపి అధ్యక్షుడు బసవేశ్వర రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు పురుషోత్తం రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, నంద్యాల అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు శ్రీనివాసులు, నంద్యాల అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు నంద్యాల అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు హుస్సేనమ్మ,, నంద్యాల అసెంబ్లీ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు మనోజ్ కుమార్ మరియు వైఎస్ఆర్సిపి మాజీ కౌంటర్ సభ్యులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాలికలకు అవగాహన కార్యక్రమం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది.

ఈ కార్యక్రమంలో సి హెచ్ ఎల్ డిస్టిక్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజా హుస్సేన్ మాట్లాడుతూ బాలికలకు ప్రభుత్వం చాలా కార్యక్రమాలు నిర్వహించబడు తునది అందులో ఒకటి బెట్టి బచావో భేటీ పడవో కార్యక్రమాలతో ప్రతి ఆడపిల్లకు మంచి భవిష్యత్తుని ఇవ్వడం జరిగినది. అలాగే చదువుకొనే వయసులో బాల్య వివాహాలు చేసుకోవటం తప్పు. సోషల్ మీడియాలో అపరిచితులు నమ్మి మోసపోవద్దు. విజయం దక్కలేదని ఆత్మహత్యలు చేసుకోవటం నేరం. మిమ్మల్ని నమ్ముకున తల్లిదండ్రులకు అన్యాయం చేయకండి అని తెలియజేయటం జరిగినది. రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా అధ్యక్షులు దస్తగిరి మాట్లాడుతూ ఆడవారికి చదువనది ఒక సంజీవి లాంటిది ఒకరిని నముకోకుండా చదువుని నమ్ముకుంటే ఉన్నత స్థాయికి వెళ్తారు. మన భారత దేశపు రాష్ట్రపతి మరియు నంద్యాల జిల్లా కలెక్టర్ ఉదాహరణకు తెలియచయటం జరిగినది. రోటరీ ఇన్నర్ వీల్ పాస్ట్ ప్రెసిడెంట్ వసుంధర దేవి మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. నేటి బాలికలే రేపటి భారతదేశ నిర్మాణ శిల్పులు. ప్రతి బాలిక విద్యను ఆయుధంగా చేసుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. బాల్య వివాహాలు, సోషల్ మీడియా మోసాలు మరియు నిరాశ వంటి వాటికి దూరంగా ఉండి తమ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలి.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజం కలిసి బాలికలకు సురక్షితమైన, ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని కల్పించినప్పుడే వారి ప్రతిభ వెలుగులోకి వస్తుంది. విద్యతో పాటు మంచి విలువలు, ఆత్మగౌరవం మరియు సేవాభావాన్ని పెంపొందించుకుంటూ ప్రతి బాలిక ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఎల్ సిబ్బంది మరియు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గారు విద్యార్థులు పాల్గొనటం జరిగినది.

## మార్పు కోసం సిపిఐ దేశ వ్యాప్తంగా పాదయాత్రలు.

**--నంద్యాల పట్టణంలో 4 వ రోజుకు చేరుకున్న సిపిఐ పాదయాత్రలు.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. సోమవారం ఉదయం నంద్యాల పట్టణంలో సలీమ్






నగర్,మున్సిపల్ ఆఫీస్ ఏరియా లో సిపిఐ నంద్యాల పట్టణ సమితి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటియుసి నంద్యాల జిల్లా కార్యదర్శి సుంకయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్, ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు,సిపిఐ నంద్యాల పట్టణ సహాయ కార్యదర్శులు లక్ష్మీదేవి, భూమని శ్రీనివాసులు, ఏఐటియుసి నంద్యాల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి. శ్రీనివాసులు, ధనుంజయ్,మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుశీలమ్మ,మహిళా సమాఖ్య నాయకురాలు వరాలు,బాశి రత్నమ్మ, పద్మావతి,సరోజమ్మ,మెడికల్ యూనియన్ నాయకులు తులషమ్మ, రమణమ్మ,ఆటో యూనియన్ నాయకులు శ్రీను, బండి శ్రీను, బాల వెంకటేశ్వర్లు, బాలుడు, రవి, రహిమాన్, సిద్దిక్, నాగార్జున, కలాం, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై ‘వైఎస్సార్‌సీపీ’ సమరభేరి: మంత్రి లోకేష్ రాజీనామాకు డిమాండ్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో






ప్రభుత్వంలో డీఎస్సీ నియామకాల్లో భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ నిరుద్యోగ యువతకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కల్లూరులో బృహత్ నిరసన ర్యాలీ హోరెత్తింది. వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి అధ్యక్షతన చేపట్టిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు కల్పలతా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కల్లూరు అర్బన్ పరిధిలోని కృష్ణనగర్ నుండి ప్రారంభమైన నిరసన ర్యాలీ బిర్లాగేట్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వరకు ఉత్సాహభరితంగా సాగింది. డీఎస్సీ వ్యవహారంలో కూటమి జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నిరుద్యోగులు పెద్దఎత్తున నినాదాలు చేశారు.

ఈ నిరసన సభలో ముఖ్య నేతలు ప్రసంగిస్తూ ప్రస్తావించిన ప్రధాన డిమాండ్లు:

యువత భవిష్యత్తుపై చెలగాటం తగదు: లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆడుకుంటే సహించేది లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు పోరాటాన్ని ఆపేది లేదని నాయకులు స్పష్టం చేశారు.

కదం తొక్కిన సీపీఐ కళాకారులు: నిరుద్యోగుల పోరాటానికి సీపీఐ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. సీపీఐ డప్పు కళాకారులు తమ ఆట పాటలతో, డప్పు దెబ్బలతో కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

భరోసా ఇచ్చిన వైఎస్సార్‌సీపీ: బాధితులైన అభ్యర్థుల పక్షాన న్యాయపోరాటం కొనసాగిస్తామని, వైఎస్సార్‌సీపీ నిరుద్యోగులకు ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కర్నూలు మాజీ మేయర్ బి.వై. రామయ్య, మాజీ డిప్యూటీ మేయర్, సీపీఐ నేత రామకృష్ణారెడ్డి, పాణ్యం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, మహిళా నాయకులు, విద్యార్థి--యువజన విభాగాల ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 121 ఫిర్యాదులు స్వీకరణ.



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)” కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ప్రజల నుంచి మొత్తం 121 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ నిర్వహించి, చట్ట పరిధిలో పరిష్కారం చూపేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. చట్టపరంగా పరిష్కరించాల్సిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, నిర్ణీత గడువులోగా ఫిర్యాదులను పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఒకే సమస్యపై ఫిర్యాదులు పునరావృతం కాకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని స్పష్టం చేశారు.

పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి సకాలంలో నివేదించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు న్యాయం అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో డాక్టర్ ఆర్.ఈ. యుగంధర్ కు అరుదైన గౌరవం..




పాణ్యం ఆగస్టు 10 పల్లె వెలుగు : శాంతిరామ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రాక్టీస్ విభాగాధిపతిగా సేవలందిస్తున్న డాక్టర్ ఆర్.ఈ.యుగంధర్ అంతర్జాతీయ స్థాయిలో అరుదైన ఘనతను సాధించారు. ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ నుంచి అధికారిక సర్టిఫికెట్, మెడలియన్‌ను అందుకున్నారు.చెన్నైలో 2026 జూలై 26న నిర్వహించిన చారిత్రాత్మక కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో రచయితలు ఒకేసారి తమ స్వంత పుస్తకాలపై సంతకాలు చేయడం అనే విభాగంలో మొత్తం 1,572 మంది రచయితలు ఒకేసారి తమ పుస్తకాలపై సంతకాలు చేసి నూతన గిన్నిస్ వరల్డ్ రికార్డును నెలకొల్పారు.ఈ ఘనతతో 2019 నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని షార్జా ఇంటర్నేషనల్ బుక్ ఫెయిర్ పేరిట ఉన్న 1,502 మంది రచయితల రికార్డు అధిగమించబడింది.ఈ చారిత్రాత్మక రికార్డు కార్యక్రమంలో భాగస్వామిగా నిలిచిన డాక్టర్ ఆర్.ఈ. యుగంధర్ తాజాగా అధికారిక గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్ మరియు అధికారిక మెడలియన్ అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచస్థాయిలో చోటుచేసుకున్న ఈ చారిత్రాత్మక ఘట్టంలో తాను కూడా ఒక భాగస్వామిగా నిలవడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందని తెలిపారు.ఈ అరుదైన ప్రపంచ రికార్డులో భాగస్వామి కావడం నా జీవితంలో మరపురాని అనుభూతి. ఈ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ అందరి ఆశీస్సులు, ప్రోత్సాహం, సహకారం వల్లే ఈ ప్రత్యేకమైన ఘనత సాధ్యమైంది” అని డాక్టర్ యుగంధర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా తనకు సహకరించిన కుటుంబ సభ్యులు, మిత్రులు, సహచరులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు మరియు కార్యక్రమ నిర్వాహకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చారుపల్లి, రెడ్డివారిపల్లెలో ఘనంగా ‘ఇంటింటికి తెలుగుదేశం’

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో శ్రీసత్యసాయి జిల్లా



చారుపల్లి, రెడ్డివారిపల్లె గ్రామాల్లో ‘ఇంటింటికి తెలుగుదేశం’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ పరిశీలకులు, ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల సమస్యలు, సలహాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నల్లమాడ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతులు స్వీయ పంట నమోదుకు అవకాశం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 10 :బండి ఆత్మకూరు మండల పరిధిలోని పెద్దదేవలాపురం రైతు సేవ కేంద్రం నందు పంట నమోదును మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ... రైతులు సాగు చేసిన పంటలను స్వీయంగా రైతులే ఏపీఎస్ యాప్ ద్వారా పంట నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ కలిగిన రైతులు స్వీయంగా పంట నమోదు చేసుకోవచ్చుని, స్వీయ నమోదు అనంతరం పంట వివరాలు రైతు సేవా కేంద్ర సిబ్బంది ధ్రువకరిస్తారని వారు తెలిపారు. ఖరీఫ్ పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఆగస్టు 15 వరకు గడవు ఉన్నదని రైతులు త్వరగా పంట బీమా చేసుకోవాలని పేర్కొన్నారు. సాగుచేసిన ప్రతి పంట ప్రతి ల్యాండ్ పర్సల్ ఈ పంట నందు నమోదు కొరకు సెప్టెంబర్ 20న ఆఖరి తేదీ కనుక త్వరగా పంట నమోదు పూర్తిచేయాలని రైతు సేవ కేంద్ర సిబ్బందిని ఏఓ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అర్ఫత్ పాల్గొన్నారు.

# డీఎస్సీ భర్తీ పారదర్శకంగా జరిగింది: సీఎం

డీఎస్సీలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావద్దనే ఉద్దేశంతో వైసీపీ ప్రయత్నించిందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు డీఎస్సీ నిర్వహిస్తామని హామీ ఇచ్చామని, అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీపై తొలి సంతకం చేశామని చంద్రబాబు తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు కొందరు కోర్టులను ఆశ్రయించారని, కోర్టులో ఉన్న సమస్యలను పరిష్కరించి ఉద్యోగాల భర్తీ చేపట్టామని పేర్కొన్నారు. డీఎస్సీ పూర్తయి ఏడాది తర్వాత వైసీపీ రోడ్డెక్కి ఆందోళనలు చేయడం ఏమిటని చంద్రబాబు ప్రశ్నించారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్పూర్తితో జైల్ భరో.

- కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాస్తారోకో భారీగా నిలిచిన వాహనాలు.
- పోలీసులకు,నాయకులకు మధ్య తోపులాటలు.
- నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలింపు.





పల్లె వెలుగు నంద్యాల రూరల్. బ్రిటీష్ పాలకులను భారతదేశాన్ని వదిలి పొమ్మని కోరిన రోజు ఆగస్టు 9. నేడు దేశంలో కార్మికులు, రైతాంగం, సామాన్య ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై సిఐటియు, రైతు సంఘం, వ్య.కా.సం ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయం నుండి సంజీవ్ నగర్ గేట్ వరకు భారీగా ప్రదర్శన చేపట్టిన అనంతరం రాస్తారోకో చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం నకు సిఐటియు పట్టణ కార్యదర్శి పి. వెంకటలింగం, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ధనుంజయుడు అధ్యక్షత వహించగాముఖ్య అతిధి గా హాజరైన రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం అందని ద్రాక్షలా మారిందని అన్నారు. తాము సృష్టిస్తున్న సంపదలో కార్మికులకు తగిన వాటా దక్కాలని తెలిపారు. భార్యా, భర్త, ఇద్దరు పిల్లలు కలిగిన కార్మిక కుటుంబానికి నెలకు కనీసం రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలి. కార్మిక హక్కులను హరించివేస్తున్న లేబర్కోడ్లను రద్దు చేయాలి. పర్మినెంట్ పనుల్లో ఉన్న ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేయాలి.శ్రామికులందరి జీవనాలపై ప్రతికూల విధానాలపై ఐక్యంగా మనం గళమెత్తాలి. బీజేపీ మోడీ పాలనలో నిరుద్యోగం, మునుపెన్నడు లేనంతగా నిత్యావసర సరుకుల ధరల పెంపు, గ్యాస్ ధరల పెంపు, పెట్రోలు, డీజిల్ ధరల పెంపు, ట్రేడ్ యూనియన్ హక్కులపై దాడి, విద్యుత్తో సహా ఆర్టీసీ, మున్సిపల్ సేవలు ప్రైవేటీకరణ, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టడం, ప్రజాస్వామ్య హక్కులపై దాడి జరుగుతున్నది. వీటికి తోడు ప్రజలను కులాలు, మతాలు వారీగా విడగొడుతున్నారు. వీటన్నింటినీ మనం ఎదురించి నిలబడాలి. ప్రజలను ఐక్యంగా నిలబెట్టాలని,కార్మికులు, రైతులు, ప్రజాస్వామ్య శక్తులు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి. జీవనోపాధులను, లౌకికతత్వాన్ని రక్షించుకోవాలి. అందరం ఐక్యమవుదామని పిలుపు నీచ్చారు.అదేవిధంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్,కార్యదర్శులు రామచంద్రుడు,సోమన్న,వ్య.కా.సం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్ లు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల కాలంలో మోడీ ప్రభుత్వం కార్మికులను నయా బానిసలుగా చేస్తుందని,వెంటనే నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని,రైతుల భూములను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పి రైతులను దివాలా తీసే విధానాలను అవలంబిస్తుందని, రైతులు పండించిన పంటలు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ఘోరంగా విఫలమైందని దేశవ్యాప్తంగా కార్మిక కర్షక ఐక్యతను మరింతగా పెంచేందుకు క్విట్ ఇండియా ఉద్యమ స్పూర్తితో ఈ రోజున దేశవ్యాప్తంగా జైలు భరో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రాబోయే కాలంలో మోడీ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా ఏకం కావాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే మహమ్మద్ గౌస్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ జిల్లా నాయకులు రత్నమయ్య, నరసింహ, ఏ ఐ టి యు సి నాయకులు శ్రీనివాసులు, నాగరాముడు,లక్ష్మీదేవి, వీరితో పాటు కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ::డిమాండ్లు :: 1) కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి. లేబర్ కోడ్ల రద్దు చేయాలి. 2) అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి. 3) పంటల ఉత్పత్తి ఖర్చులపై అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలి. 4) కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి. 5) మహాత్మ గ్రామీణ ఉపాధి హామీ పునరుద్ధరణ. రోజుకు రూ. 600 కనీస వేతనం ఇవ్వాలి. 6) పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించాలి. 7) విద్యుత్తు, ఆర్టీసీ, మున్సిపాల్టీలలో ప్రైవేటీకరణ విధానాలు ఆపాలని డిమాండ్ చేశారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తం



- స్టేట్ కన్సల్టెంట్ ఎంటమాలజిస్ట్ కొండారెడ్డి
- జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్ రావు



నంద్యాల పల్లె వెలుగు ఆగస్టు 10 : వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఈ సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్టేట్ కన్సల్టెంట్ ఎంటమాలజిస్ట్ కొండారెడ్డి, జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు సూచించారు. సోమవారం నంద్యాలలో స్థానిక యూపీహెచ్‌ఎస్సి గాంధీ నగర్ లో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లకు, ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించేందుకుగాను శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంటమాలజిస్ట్ కొండారెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని దోమ కాటు వల్ల వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిరంతరం ప్రజలకు అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎంటమాలాజికల్ సర్వే మరియు లెఫ్ట్ ఆర్ పద్ధతులను సర్వేలెన్సుతోపాటు విపులంగా వివరించడంతోపాటు ప్రత్యక్ష పద్ధతులలో వాహిక జనిత వ్యాధుల నియంత్రణ పద్ధతులను గురించి వివరించారు. మంచినీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి ( వాహన టైర్లు, టెంకాయ చిప్పలు, ఉపయోగించని కూలర్లు, గచ్చులు వంటి వాటిని) నిల్వ ఉండే నీటిని తొలగించాలని అన్నారు. అప్డేట్ పైడితరం వంటి డింభక లార్వా నాశనం మందులను పిచికారి చేయించాలని అన్నారు. సాయంత్రం సమయంలో మలాథియాన్ టెక్నికల్ ను సాగించేయించాలని అన్నారు. దోమతెరలు వాడకం, వాటి ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. రోడ్డుకి ఇరువైపులా అవగాహన హోర్డింగ్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. పోస్టర్లు, కరపత్రం లాంటివి ప్రజలకు పంపిణీ చేస్తూ అవగాహన కల్పించడంతోపాటు తరచూ సమూహ సమావేశాలను నిర్వహించాలని అన్నారు. ర్యాలీల ద్వారా ప్రజలను ప్రభుత్వం చేస్తూ నిరంతరం ప్రజలతో సిబ్బంది మమేకం కావాలని అన్నారు. సీజన్లో మలేరియా డెంగ్యూ చికెన్ గునియా మెదడువాపు వంటి వ్యాధుల గురించి అధికారులకు జిల్లాలోని ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.

# వైసీపీ రౌడీ మూకల దారుణం: పక్కా ప్లాన్ ప్రకారమే టీడీపీ నేత ఇంతియాజ్ హత్య

- హంద్రీ నది అక్రమాలను ప్రశ్నించినందుకే కక్షగట్టి ప్రాణాలు తీశారు
- కర్నూలులో వరుస హత్యలపై విరుచుకుపడిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్
- రౌడీ మూకలను తుడిచిపెడతాం.. త్వరలోనే సీఎం చంద్రబాబు దృష్టికి కర్నూలు పరిస్థితులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అధికార దాహంతో వైసీపీ రౌడీ మూకలు హత్యలు, హత్యాయత్నాలకు పాల్పడుతూ కర్నూలులో అరాచకాలు సృష్టిస్తున్నాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. టీడీపీ తీవ్రంగా శ్రమించి పనిచేస్తున్న కార్యకర్త ఇంతియాజ్ బాషాను ఒక పక్కా పథకం ప్రకారమే దారుణంగా హత్య చేశారని ఆరోపించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు.

**అక్రమాలను ప్రశ్నించడమే నేరమా?**

గత ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేసిన ఇంతియాజ్‌ను నామినేషన్ ఉపసంహరించుకోవాలని వైసీపీ వర్గీయులు బెదిరించడమే కాకుండా ఆయన ఇంటిపైకి వెళ్లి గొడవ చేశారని మంత్రి గుర్తుచేశారు. ఆ తర్వాత టీడీపీలో చేరిన ఇంతియాజ్, హంద్రీ నది తీరంలో వైసీపీ నేతలు సాగిస్తున్న కబ్జాలు, అక్రమాలను ధైర్యంగా బయటపెట్టారని... ఆ కక్షతోనే ఆయనను రెచ్చగొట్టేలా ర్యాలీలు చేశారని, అధికారులకు మొరపెట్టుకున్నా వారి తీరు మారలేదని ఆగ్రహం




పొట్టనబెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇంటెలిజెన్స్ వైఫల్యంపై అసహనం:**

గత రెండేళ్లలో కర్నూలులో జరిగిన మూడు హత్యల్లోనూ వైసీపీ ప్రమేయం స్పష్టంగా ఉందన్నారు. “ఇంతియాజ్‌ను చంపుతామని వారం రోజుల ముందే సోషల్ మీడియాలో పరోక్ష పోస్టులు వచ్చినా ఇంటెలిజెన్స్ వర్గాలు ఎందుకు కనిపెట్టలేకపోయాయి? ఇప్పటికైనా పోలీసులు ఈ వ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకోవాలి” అని స్పష్టం చేశారు. గతంలో తన కార్యాలయం ముందు ఉద్దేశపూర్వకంగానే వైసీపీ నేతలు వ్యక్తం చేశారు.

**ఫ్యాక్షనిజం తరహాలోనే రౌడీయిజానికి చరమగీతం:**

కర్నూలులో నెలకొన్న ప్రస్తుత అరాచక పరిస్థితులను త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. 1994-2004 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం ఫ్యాక్షనిజం నడుము విరిచినట్లే, ఇప్పుడు కర్నూలులోని రౌడీ మూకలను కూడా తుడిచిపెట్టేలా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి టీజీ భరత్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

# డీఎస్సీ బాధితుల గొంతుకగా

## ఎమ్మిగనూరులో ఎర్రకోట రాజీవ్ రెడ్డి భారీ నిరసన








ఎమ్మిగనూరు, ఆగస్టు 10: డీఎస్సీలో అక్రమ నియామకాలు, పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలని, నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని, విద్యా దీవెన--వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో సోమవారం భారీ 2025 మెగా నిరసన ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి వేలాది మంది నిరుద్యోగ యువత, విద్యార్థులు, డీఎస్సీ అభ్యర్థులు, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. శిల్పా ఎస్టేట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ సోమప్ప సర్కిల్ వరకు సాగింది. "డీఎస్సీ బాధితులకు న్యాయం చేయాలి.. నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి.. నారా లోకేష్ డౌన్ డౌన్" అంటూ చేసిన నినాదాలతో ఎమ్మిగనూరు పట్టణం మారుమోగింది. ర్యాలీలో రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు తెర్నేకల్ సురేంద్ర రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు మండల కన్వీనర్ బసిరెడ్డి, రాష్ట్ర మేధావుల ప్రధాన కార్యదర్శి కనకవీడు లక్ష్మీకాంత్ రెడ్డి, ఎంపీపీ కేశన్న, గారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెర్నేకల్ సురేంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు యువతకు నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెంపు వంటి అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని విమర్శించారు. నిరుద్యోగ యువత, విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడకుండా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ.. చంద్రబాబు పాలనలో ప్రజా సమస్యల కంటే ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఎమ్మిగనూరు మండల సీనియర్ నాయకులు బి.ఆర్. బసి రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా సూపర్ సిక్స్ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కంటే రాజకీయ ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు.

**"ఇది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ"**

నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు మాట్లాడుతూ.. "ఇది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. డీఎస్సీ వ్యవహారంలో వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను ప్రజల ముందుంచాలని, అవసరమైతే సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని, విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగులు, యువత కోసం వైఎస్సార్‌సీపీ ఎప్పటికీ పోరాడుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమాలను అడ్డుకునేందుకు పోలీసులు, అధికారులను ఉపయోగించుకుని వైఎస్సార్‌సీపీ నాయకులు, విద్యార్థి--యువజన నాయకులకు నోటీసులు ఇవ్వడం, ఆంక్షలు విధించడం, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమేనని రాజీవ్ రెడ్డి విమర్శించారు. వైఎస్సార్‌సీపీ కార్యక్రమాల్లో పాల్గొంటే సంక్షేమ పథకాలు నిలిపివేస్తామంటూ కార్యకర్తలు, యువతను బెదిరించడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల హక్కు వాటిని రాజకీయ బెదిరింపులకు ఉపయోగించుకునే హక్కు ఎవరికీ లేదు. నోటీసులతోనూ, పోలీసు ఆంక్షలతోనూ ప్రజల గొంతును అణచలేరు. విద్యార్థులు, నిరుద్యోగుల న్యాయం కోసం మా పోరాటం కొనసాగుతుంది అని రాజీవ్ రెడ్డి స్పష్టం చేశారు. డీఎస్సీ వ్యవహారంలో బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని, అక్రమ నియామకాలు, పేపర్ లీకేజీపై సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో లక్షలాది మందికి సచివాలయ ఉద్యోగాలు కల్పించినా, దానిని రాజకీయ ప్రచారంగా మార్చుకోలేదని రాజీవ్ రెడ్డి గుర్తు చేశారు. ప్రస్తుతం డీఎస్సీ అంశంపై ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రచార కార్యక్రమాలతో అసలు సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేయవద్దని సూచించారు. చివరగా "విద్యార్థుల కోసం.. నిరుద్యోగుల కోసం.. యువత భవిష్యత్తు కోసం.. న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం ఆగదు" అని ఎర్రకోట రాజీవ్ రెడ్డి స్పష్టం చేశారు. "ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, యువజన--విద్యార్థి విభాగాల నాయకులు, గ్రామ, వార్డు కమిటీ ప్రతినిధులు, విద్యార్థులు, యువత, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు".

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అవయవదానంపై విస్తృత అవగాహన కార్యక్రమం.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఐ సపోర్ట్ ఆర్గాన్ డొనేషన్ సెల్ఫీ పోటో పాయింట్ లో పాల్గొని, అంగీకార పత్రాన్ని పూరించి రెడ్ క్రాస్ వారికి అందజేసిన జిల్లా కలెక్టర్.








పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో జిల్లాలో నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలను గౌరవ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ప్రారంభించారు .కలెక్టరేట్ కార్యాలయంలోని పి జి ఆర్ ఎస్ హాల్ ముందు ఏర్పాటుచేసిన ఐ సపోర్ట్ ఆర్గాన్ డొనేషన్ అనే సెల్ఫీ ఫోటో పాయింట్ లో ఫోటో దిగి ఆర్గాన్ డొనేషన్ ను అంగీకరిస్తూ అప్లికేషన్ ను పూరించి రెడ్ క్రాస్ ప్రతినిధులకు అందజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఐపీఎస్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల , సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష , జిల్లా అధికారులు రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తదుపరి పీజీఆర్ఎస్ హాల్ నందు ఆర్గాన్ డొనేషన్ పై రెడ్ క్రాస్ ముద్రించిన అవగాహన పోస్టర్లను విడుదల చేయడంతో పాటుగా అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . కర్నూల్ మెడికల్ కళాశాలకు చెందిన లెక్చరర్ బి సురేష్ కుమార్ ఆర్గాన్ డొనేషన్ కు సంబంధించిన అన్ని అంశాలను పిపిటి ద్వారా అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగి పంచాయతీ కార్యదర్శి బొప్పా సుజాత మొట్టమొదట మహిళా అవయవదాత గురించి వివరిస్తూ, చనిపోయిన తర్వాత కూడా ఎనిమిది మందిని మనం బ్రతికించవచ్చని, చనిపోయిన తర్వాత ఈ శరీరము మట్టిలో కలిసిపోతుందని ప్రతి ఒక్కరము అవయవదానానికి ముందుకు రావాలని, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లాలో అవయవదానంపై విస్తృతంగా అవగాహన కల్పిస్తామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దాదాపు 200 మందికి పైగా అధికారులు ప్రజలు అవయావధానానికి అంగీకరిస్తూ రిజిస్ట్రేషన్ చేసుకుని ఐ సపోర్ట్ ఆర్గాన్ డొనేషన్ సెల్ఫీ దిగారు. తదుపరి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవయవ దానం పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, కర్నూల్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ బి సురేష్ కుమార్, రెడ్ క్రాస్ ఉమెన్స్ వింగ్ వసుంధర దేవి , ప్రభుత్వ కళాశాల రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ సంజయ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విజయానంద్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డి కె టి భూమి అక్రమ రిజిస్ట్రేషన్‌పై తహసీల్దార్‌కు ఫిర్యాదు



పోరుమామిళ్ల, ఆగస్టు 10: ( పల్లె వెలుగు ):తమకు ప్రభుత్వం మంజూరు చేసిన డీకేటి భూమిని నకిలీ పత్రాల ద్వారా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపిస్తూ పోరుమామిళ్ల మండలం గిరినగర్ ప్రాంతానికి చెందిన చాటకొండు గురయ్య సోమవారం పోరుమామిళ్ల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.
గురయ్య సమర్పించిన అర్జీ ప్రకారం.. రంగసముద్రం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1306/2లో 4.96 ఎకరాల భూమిని 1989లో డి కె టి పట్టా నంబర్ 42/1399ఖీ ద్వారా తనకు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అనంతరం 2009లో పోరుమామిళ్ల తహసీల్దార్ కార్యాలయం నుంచి తనకు పొసెషన్ సర్టిఫికెట్ కూడా జారీ అయిందని పేర్కొన్నారు. అయితే కలసపాడు మండలం ముసలిరెడ్డిపల్లి ఎంపీపీ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసిన కల్లూరి రామకృష్ణ రెడ్డి అనే వ్యక్తి, సదరు భూమిని బ్యాంకు వేలంలో కొనుగోలు చేసినట్లు ఒక పత్రం సృష్టించి, రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని గురయ్య ఆరోపించారు. 25-06-2011న డాక్యుమెంట్ నంబర్ 197/2011 ద్వారా కల్లూరి రామిరెడ్డి పేరుతో, అనంతరం 22-07-2011న డాక్యుమెంట్ నంబర్ 2567/2011 ద్వారా తన పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తదుపరి భూమిని ప్లాట్లుగా విభజించి విక్రయించారని, ఈ వ్యవహారంలో మరికొందరి ప్రమేయం ఉందని గురయ్య ఆరోపించారు. తనకు చెందిన భూమిపై అక్రమంగా నిర్మాణాలు చేపడుతూ, తమను మరియు కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ భూమికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో (డబ్ల్యూ. పి) నం. .5156/2024 కేసు నడుస్తోందని, అలాగే బద్వేల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఓ ఎస్.నం .139/2022, ఐ ఏ .నం .460/2022 కేసుల్లో తమకు ఇంజక్షన్ ఆర్డర్ మంజూరైందని గురయ్య తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ భూమిలో నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. సర్వే నంబర్ 1306/2పై కోర్టు తుది నిర్ణయం వెలువడే వరకు ఎలాంటి ఆన్‌లైన్ మార్పులు, పొసెషన్ సర్టిఫికెట్లు లేదా ఇతర రెవెన్యూ చర్యలు చేపట్టవద్దని తహసీల్దార్‌ను కోరారు. వివాదాస్పద రిజిస్ట్రేషన్లపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తన అర్జీకి డి కె టి పట్టా, పట్టాదారు పాస్‌బుక్, పొసెషన్ సర్టిఫికెట్, కోర్టు ఉత్తర్వుల ప్రతులు, ఆన్‌లైన్ ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్‌లను జత చేసినట్లు గురయ్య తెలిపారు. ఈ ఫిర్యాదు ప్రతులను జిల్లా కలెక్టర్, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ తదితర అధికారులకు కూడా పంపినట్లు పేర్కొన్నారు. ధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని బాధితుడు కోరుతున్నారు.

## సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు


☛ కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

☛ 'ప్రజా ఫిర్యాదుల' స్వీకరణకు 21 అర్జీలు




పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగర ప్రజల నుంచి వివిధ రూపాల్లో అందుతున్న అర్జీల పరిష్కారంలో జాప్యం తగదని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులకు సూచించారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య ప్రాంతాన్ని సందర్శించినప్పుడు సమస్యను పూర్తిగా గ్రహించి, పరిష్కారం కనుగొనడం సులభమవుతుందన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను నిర్దేశిత గడువులోపు శాశ్వతంగా పరిష్కరించి, ప్రజల సంతృప్తి స్థాయిని పెంచుదామని కమిషనర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 21 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ జునైద్, ఎస్ఈ రమణమూర్తి, కార్యదర్శి నాగరాజు, ఏసిపిలు శబ్నం శాస్త్రీ, నాగరాజు, ఆర్వోలు వాజిద్, క్రిస్టోఫర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నందీశ్వరుని ప్రదోషకాల పూజలు



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన నందీశ్వరునికి వేద పండితులు ప్రదోషకాలంలో విశేష అభిషేకాలు, అర్చనల పూజలను వేదోక్తంగా చేశారు. సోమవారం ఆషాడ బహుళ త్రయోదశి నంది ప్రదోషం సందర్భంగా దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో విశేషాభిషేకాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలోనే గణపతిపూజ, ద్రవ్య పూజ పీఠార్చన,గంధం, పలురకాల చూర్ణాలతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## మహానందిలో పల్లకి సేవ



మహానంది, పల్లె వెలుగు మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లకు సోమవారం పల్లకిసేవను వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఆలయ వేద పండితులు, అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. అనంతరం శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ ప్రాకారంలో వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

### తప్పిపోయిన ఐదేళ్ల బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన

# శక్తి టీమ్ పోలీసులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో  కర్నూలు ఆర్టీసీ బస్టాండ్‌లో తప్పిపోయిన ఐదేళ్ల బాలుడిని




'శక్తి టీమ్' పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి, సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. సమాచారం మేరకు... పత్తికొండ మండలం హోసూరు గ్రామానికి చెందిన మంగలి ఉమా తన ఐదేళ్ల కుమారుడు ఎం. మంజునాథ్‌తో కలిసి కర్నూలు ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చారు. ఆ సమయంలో బాలుడు మంజునాథ్ అకస్మాత్తుగా కనిపించకుండా పోయాడు. బస్టాండ్‌లో విధులు నిర్వహిస్తున్న శక్తి టీమ్ హెడ్ కానిస్టేబుళ్లు ఎం. మహబూబ్ ఖాన్ (హెచ్‌సీ 1584), సి. విజయ్ కుమార్ (హెచ్‌సీ 1725)లను బాధితురాలు కలిసి సహాయం కోరింది. వెంటనే స్పందించిన హెచ్‌సీలు బస్టాండ్ పరిసర ప్రాంతాలను జల్లెడ పట్టారు. ఈ క్రమంలో అలంపూర్ ప్లాట్‌ఫామ్ సమీపంలో ఏడుస్తూ తిరుగుతున్న బాలుడిని గుర్తించి పట్టుకున్నారు. అనంతరం బాలుడిని తల్లిదండ్రుల చెంతకు సురక్షితంగా చేర్చారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన శక్తి టీమ్ సిబ్బంది మహబూబ్ ఖాన్, విజయ్ కుమార్‌లను జిల్లా పోలీసు అధికారులు అభినందించారు.

## ఆరోగ్య నగరానికి క్రిమిసంహారక కవచం

- ప్రతిరోజు 4 వేల లీటర్ల సోడియం హైపోక్లోరైట్ పిచికారీ
- కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరంలో ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలను మరింత ముమ్మరం చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు క్రిమిసంహారక ద్రావణం పిచికారీని విస్తృతంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సోమవారం పాతబస్తీలోని పెద్ద మార్కెట్ వద్ద సోడియం హైపోక్లోరైట్ పిచికారీ కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ ఉచితంగా అందిస్తున్న సోడియం హైపోక్లోరైట్ ద్రావణాన్ని నగరంలోని వివిధ ప్రాంతాల్లో పిచికారీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ సుమారు 4 వేల లీటర్ల హైపోక్లోరైట్ ద్రావణాన్ని పిచికారీ చేసేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ముఖ్యంగా మార్కెట్లు, రద్దీ ప్రాంతాలు, ప్రధాన రహదారులు, కాలనీలు, డ్రైనేజీ పరిసరాలు, చెత్త నిల్వ ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కమిషనర్ వివరించారు. ప్రజారోగ్య పరిరక్షణలో నగరపాలక సంస్థతో పాటు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజిస్ట్ సత్యనారాయణ, సానిటరీ ఇంస్పెక్టర్‌లు లోకేష్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.ం

# ఎల్లార్తి ఆలయ నిర్మాణానికి ఈబీజీ గోవింద్ గౌడ్ రూ.50 వేల విరాళం



హోళగుంద పల్లె వెలుగు ఆగస్టు : 10 మండలంలోని ఎల్లార్తి గ్రామంలో శ్రీ లక్ష్మీమమ్మ--శ్రీ కొలపురమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నెల 26న నిర్వహించనున్న ప్రతిష్ఠా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విజయవంతం చేయాలని కోరుతూ గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఆలూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. గ్రామ పెద్దల ఆహ్వానాన్ని స్వీకరించిన ఈబీజీ గోవింద్ గౌడ్, ఆలయ నిర్మాణం కోసం తనవంతు సహాయంగా రూ.50,000 ఆర్థిక సహాయాన్ని విరాళంగా అందించారు. టీడీపీ యువ నాయకులు ఈబీజీ రాజేంద్ర గౌడ్ కూడా ఆలయ నిర్మాణానికి తమ సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు గౌరవం ఇస్తూ ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన ఈబీజీ గోవింద్ గౌడ్, ఈబీజీ రాజేంద్ర గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 26న జరిగే శ్రీ లక్ష్మీమమ్మ--శ్రీ కొలపురమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని గ్రామ ప్రజలందరి సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిష్ఠా మహోత్సవానికి ఈబీజీ గోవింద్ గౌడ్ హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని గ్రామ పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో శేషిరెడ్డి, నాగరాజ్ గౌడ్, ధనప్ప, సర్దార్, భంధాప, మలేషప్ప, నాగేషప్ప, మహదేవప్ప, పూజారి కుమార్, మహేష్, ఎల్లార్తి గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'నేషన్ బిల్డింగ్‌లో భాగస్వాములు' కావాలి.

- దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలి.
- ఆగస్టు 10 నుంచి 15 వరకు జిల్లాలో విస్తృతంగా 'నేషన్ బిల్డింగ్' కార్యక్రమాలు.
- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'నేషన్ బిల్డింగ్‌లో భాగస్వాములు' ప్రచార కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఫిర్యాదుల స్వీకరణ అనంతరం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు ప్రజల భాగస్వామ్యంతో వివిధ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. దేశ నిర్మాణం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను గుర్తించి చురుకుగా భాగస్వామి కావాలని పేర్కొన్నారు.

హర్ ఘర్ తిరంగా.. ప్రతి ఇంటా జాతీయ పతాకం

ఆగస్టు 13 నుంచి 15వ తేదీ వరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ఇల్లు, వాణిజ్య సంస్థ, ప్రభుత్వ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల తరపున అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రమే జెండా ఎగురవేయడం కాకుండా, ప్రజలతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వారిలో దేశభక్తి భావనను మరింతగా పెంపొందించాలని సూచించారు.

ఆగస్టు 14న భారీగా మొక్కలు నాటే కార్యక్రమం

ఆగస్టు 14న జిల్లావ్యాప్తంగా ఒకేరోజు విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అటవీ, ఉద్యానవన శాఖల సహకారంతో ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లోని ప్రముఖ ప్రదేశాలు, ఇతర అనువైన ప్రాంతాలతో పాటు ప్రజలు తమ ఇళ్ల వద్ద కూడా మొక్కలు నాటేలా ప్రోత్సహించాలన్నారు.

మొక్క నాటే సమయంలో జాతీయ పతాకాన్ని చేతబూని, దేశ నిర్మాణంలో తాము అందించదలచిన కృషిపై ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను బాధ్యతగా సంరక్షిస్తూ, తమ లక్ష్యం, భవిష్యత్ దిశకు గుర్తుగా దాన్ని పెంచేలా ప్రజలను చైతన్యపరచాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, సందేశాలను సోషల్ మీడియా, ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

త్రివర్ణ కాంతులతో ప్రభుత్వ భవనాల అలంకరణ

ఆగస్టు 14, 15 తేదీల్లో జిల్లాలోని ప్రభుత్వ భవనాలు, ప్రధాన ప్రదేశాలను జాతీయ పతాకంలోని మూడు రంగుల విద్యుత్ కాంతులతో అలంకరించాలని కలెక్టర్ ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొనేలా అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.

పాఠశాలల్లో 'అనే నేను'.. భవిష్యత్‌పై విద్యార్థుల ప్రతిజ్ఞ

ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక తరగతుల ద్వారా 'అనే నేను' కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో తాము ఏమి కావాలనుకుంటున్నారు, రాష్ట్రం, దేశ నిర్మాణంలో తాము ఎలాంటి పాత్ర పోషించాలనుకుంటున్నారు అనే అంశాలపై స్వయంగా ఆలోచించి తమ అభిప్రాయాలను వ్యక్తపరిచేలా ప్రోత్సహించాలన్నారు.

ప్రతి విద్యార్థి ఒకే విధమైన ప్రతిజ్ఞను చేయకుండా, తన ఆసక్తి, లక్ష్యం, ఆలోచనలకు అనుగుణంగా దేశ నిర్మాణానికి తాను అందించదలచిన సేవను స్వయంగా పేర్కొనేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఉత్తమమైన, స్ఫూర్తిదాయకమైన ప్రతిజ్ఞలను ఎంపిక చేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రస్తావిస్తూ విద్యార్థులను ప్రోత్సహించాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు.

# రజక ఈరమ్మ మృతికి కారణమైన వారిని తక్షణమే అరెస్టు చేయాలి

**వీఆర్వో, సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలి -- హోళగుంద రజక సంఘం డిమాండ్**



హోళగుంద పల్లె వెలుగు ఆగస్టు : 10 గోనెగండ్ల గ్రామానికి చెందిన రజక ఈరమ్మ మృతికి కారణమైన వారిని తక్షణమే అరెస్టు చేసి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని హోళగుంద గ్రామ రజక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు రజక సంఘం ఆధ్వర్యంలో నాయకులు సమావేశమై తమ నిరసనను వ్యక్తం చేశారు. రజక సంఘం నాయకులు తెలిపిన వివరాల ప్రకారం.. గోనెగండ్ల గ్రామానికి చెందిన రజక ఈరమ్మ 1962 సంవత్సరం నుంచి భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తోందని తెలిపారు. ఇటీవల జరిగిన భూ సర్వేలో భాగంగా ఈరమ్మ సాగు చేస్తున్న భూమిని ఇతరుల పేర్లపై ఆన్‌లైన్‌లో నమోదు చేశారని ఆరోపించారు.

ఈ క్రమంలో ఈరమ్మ పొలంలోకి ట్రాక్టర్‌తో దున్నేందుకు వెళ్లిన సమయంలో ఆమె అడ్డుకోవడానికి ప్రయత్నించగా, ఆమెను దూషించి బెదిరించారని, పురుగుల మందు డబ్బాను ఆమె వైపు విసిరారని రజక సంఘం నాయకులు ఆరోపించారు. అనంతరం ఈరమ్మ పురుగుల మందు సేవించడంతో చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని, ఐదు రోజుల పాటు చికిత్స పొందుతూ మృతి చెందిందని తెలిపారు. ఈరమ్మ మృతికి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలని, వీఆర్వో, సర్వేయర్‌లపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అలాగే ఈరమ్మ సాగు చేసిన భూమిపై ఇప్పటికే కోర్టులో వివాదం కొనసాగుతున్నప్పటికీ, అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేశారని వారు ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి, భూమిని ఈరమ్మ కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈరమ్మ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే తగిన నష్టపరిహారం అందించాలని, ఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే జిల్లా స్థాయి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కురుకుంద నాగరాజు, శేకన్న మంగయ్య, ఎల్ఐసీ లక్ష్మన్న, కరెంటు లక్ష్మన్న, క్లబ్ ఈరన్న, నాగేంద్ర, ఈరన్న, సీఐటీయూ నాగరాజు, ఎలక్ట్రిషన్ మల్లి, హనుమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పరామర్శకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలిరావాలి

***ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి అరెస్టును తీవ్రంగా ఖండించిన వైఎస్సార్‌సీపీ నాయకులు***



హోళగుంద పల్లె వెలుగు ఆగస్టు : 10 వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 13న కర్నూలు జిల్లాకు రానున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూసినే విరుపాక్షి అభిమానులు పెద్ద ఎత్తున కర్నూలుకు తరలిరావాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా జైలులో ఉన్న ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షిని వైఎస్ జగన్ పరామర్శించనున్నట్లు తెలిపారు. హొళగుంద మండల కేంద్రంలోని వాల్మీకి సర్కిల్‌లో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు సమావేశమై ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి అరెస్టును తీవ్రంగా ఖండించారు. అధికార పార్టీకి చెందిన వారు దాడులకు పాల్పడితే వారికి రక్షణ కల్పిస్తూ, వైఎస్సార్‌సీపీకి చెందిన వారు బాధితులుగా ఉన్న సందర్భాల్లో వారిపైనే కేసులు నమోదు చేస్తున్నారని నాయకులు ఆరోపించారు.

చిప్పగిరి మండలం నేమకల్లులో వైఎస్సార్‌సీపీ నాయకుడి ఇంటిపై టీడీపీ కార్యకర్తలు దాడి చేశారని, తనకు ప్రాణహాని ఉందని, కుటుంబాన్ని కాపాడాలని సదరు నాయకుడు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షికి ఫోన్ చేసి సహాయం కోరారని వారు తెలిపారు. ఒక కార్యకర్త ప్రాణభయంతో సహాయం కోరినప్పుడు స్పందించడం ఎమ్మెల్యే చేసిన నేరమా? అని ప్రశ్నించారు. బాధితులకు అండగా నిలిచినందుకే ఎమ్మెల్యేను అరెస్టు చేశారని వారు ఆరోపించారు.

ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి అరెస్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఆయనకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో కర్నూలుకు తరలిరావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ షఫీ ఉల్లా, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె. గిరి, రాష్ట్ర పంచాయతీ వింగ్ సెక్రటరీ శేషప్ప, ఎంపీపీ తనయుడు ఈసా, మౌనేష్, కొండా అమరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కనకదాసు ఆలయ గేటు నిర్మాణానికి రూ.21 వేల విరాళం

హోళగుంద పల్లె వెలుగు ఆగస్టు : 10 హొళగుంద మండల కేంద్రంలో నిర్మించిన కురువల



కుల దైవం శ్రీ భక్త కనకదాసు స్వామి ఆలయానికి గేటు నిర్మాణం కోసం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ మరియు వారి తనయుడు, యువ నాయకులు రాజేంద్ర గౌడ్ తమ వంతు బాధ్యతగా రూ.21,000 విరాళాన్ని అందజేశారు.

ఈ విరాళాన్ని కురువ సంఘం సీనియర్ నాయకులు, కుల పెద్దలకు అందజేశారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం పట్ల కురువ సంఘం నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్, రాజేంద్ర గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం సీనియర్ నాయకులు డీసీ బజ్జన్న (గజ్జహల్లి), శేషప్ప (మాజీ సర్పంచ్, వందవాగలి), రాజన్న (వందవాగలి), భీమన్న (లింగంపల్లి), నాగరాజు (ఎం.డి. హళ్లి) తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భక్త కనకదాసు ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని సంఘం నాయకులు పేర్కొన్నారు.

## హెచ్ఐవీ--ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన కల్పించాలి

**-మిషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమంలో ఆర్‌డీఓ హెచ్. చంద్రమోహన్**

బద్వేల్, ఆగస్టు 10: ( పల్లె వెలుగు )హెచ్ఐవీ--ఎయిడ్స్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బద్వేల్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ హెచ్. చంద్రమోహన్ సూచించారు.




బద్వేల్ పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కార్యాలయంలో ఆర్‌డీఓ హెచ్. చంద్రమోహన్ ఆధ్వర్యంలో మిషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవీ--ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు రూపొందించిన (ఐఈసీ )ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు వివిధ కమ్యూనిటీ ప్రాంతాలతో పాటు జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, పాఠశాలల్లో హెచ్ఐవీ--ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువతకు హెచ్ఐవీ వ్యాప్తి, నివారణ చర్యలు, అపోహలు, జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ మాట్లాడుతూ హెచ్ఐవీ--ఎయిడ్స్‌పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, వ్యాధి నివారణకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన పెంచాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. ప్రజలందరికీ సరైన సమాచారం అందించడం ద్వారా హెచ్ఐవీ--ఎయిడ్స్ లేని సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు.

కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ శ్రీకాంత్, డిప్యూటీ సివిల్ సర్జన్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీనివాసులు, జోనల్ సూపర్‌వైజర్ సీఎల్‌డబ్ల్యూ కవిత, వెంకటరమణ, ఆర్‌కేఎస్‌కే కౌన్సిలర్ భారతీ లక్ష్మి, ఎన్‌జీవోలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల యూనిట్ లో పనిచేస్తున్న ఇ.జయ శంకర్ అనారోగ్య సమస్యతో మృతి.

- జిల్లా ఎస్పీ ఆదేశాలతో సంబంధిత అధికారుల పరామర్శ..
- అంత్యక్రియల నిమిత్తం 10,000/-కుటుంబానికి అందజేత.



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా నంద్యాల యూనిట్ నందు విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ డి.జయ శంకర్ కొన్ని రోజులుగా అనారోగ్య సమస్య కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నేడు మృతి చెందడం జరిగింది. ఇతనికి భార్య మరియు ఇద్దరు కుమారులు ఉన్నారు. అతడు 2004వ సంవత్సరంలో హోంగార్డుగా పోలీస్ శాఖలో నియామకం కావడం జరిగింది. ప్రస్తుతం నంద్యాల రూరల్ ఇన్స్పెక్టర్ వద్ద డ్రైవరు గా విధులు నిర్వహిస్తున్నాడు. హోంగార్డ్ చనిపోయిన వార్తా తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా సాయుధ బలగాల అదనపు ఎస్పీ చిన్నికృష్ణ మరియు రిజర్వు ఇన్స్పెక్టర్ విజయ్ నరసింహ,సురేష్,హోంగార్డ్ ఇంచార్జి గోరెంట్ల మరియు పోలీసు సిబ్బంది హోంగార్డ్ కుటుంబాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు.అనంతరం పోలీసు శాఖ తరుపున హోంగార్డ్ కుటుంబానికి అంత్య క్రియల ఖర్చుల నిమితం 10,000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

పోలీస్ శాఖ తరపున డి.జయ శంకర్ కుటుంబానికి రావలసిన బెనిఫిట్స్ ను త్వరలో అందజేయడం జరుగుతుందని పోలీసు అదికారులు తెలియజేయడం జరిగింది.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను మర్యాద పూర్వకంగా తోటి ఎంపీ లతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



పల్లె వెలుగు న్యూఢిల్లీ. న్యూ ఢిల్లీలో సోమవారం సహచర తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ సభ్యులతో కలిసి మర్యాద పూర్వకంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను ఆయన కార్యాలయంలో కలవడం జరిగిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాధాన్యత, అభివృద్ధి, భవిష్యత్ దార్శనికతను ప్రతిబింబించే పుస్తకాన్ని హోంమంత్రి కి అందజేశామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# ప్రియాంక కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం

- మంత్రి టీజీ భరత్ నేతృత్వంలో పరామర్శ
- వైద్య ఖర్చులు, పీజీ ఫీజులు భరిస్తామని హామీ





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాజమండ్రిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన వైద్య విద్యార్థిని ప్రియాంక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఎక్లాస్పూర్ గ్రామంలోని ప్రియాంక స్వగృహానికి ఆదివారం వెళ్లిన మంత్రి, ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ?అనంతరం ప్రియాంక తండ్రి సహా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 20 లక్షల ఆర్థిక సాయం చెక్కును బాధితురాలి తండ్రికి అందించారు. ?ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరామర్శతో పాటు ప్రభుత్వం చేపడుతున్న పలు చర్యలను వెల్లడించారు: ?కఠిన చర్యలు: ప్రమాదానికి కారణమైన దోషులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని, వారికి తగిన శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు. ?వైద్య ఖర్చుల భరం: ప్రమాదం తర్వాత ఆసుపత్రిలో ప్రియాంక పొందిన చికిత్సకు అయిన సమగ్ర వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది.?పీజీ ఫీజుల చెల్లింపు: ప్రియాంక మెడికల్ పీజీ సీటుకు సంబంధించిన మిగిలిన ఫీజుల వ్యయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వమే అందజేస్తుందని తెలిపారు. ?బాధిత కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా భవిష్యత్తులోనూ అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ప్రభుత్వం వారికి ఎల్లవేళలా తోడుగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.

# గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

**ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో వైద్యుల సూచనలు**



బద్వేల్, ఆగస్టు 10: ( పల్లె వెలుగు )బద్వేల్ మండల పరిధిలోని తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, సురక్షిత ప్రసవం, పోషకాహారం, రక్తహీనత నివారణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి. రాజేష్ కుమార్, సంజీవిని ప్రైవేట్ ఆసుపత్రి స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ శివలలిత మాట్లాడుతూ ప్రతి గర్భిణీ రక్తహీనతకు గురికాకుండా పోషకాహారం తీసుకోవాలని, గర్భధారణ సమయంలో వైద్యులు, స్త్రీ వ్యాధి నిపుణుల సలహాలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలకు రక్త పరీక్షలు, బీపీ, షుగర్ తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగితే ఉచిత వైద్యం, ఉచిత రక్త పరీక్షలతో పాటు అవసరమైన సమయంలో 108 అంబులెన్స్ ద్వారా ఉచిత రవాణా సదుపాయం అందుబాటులో ఉందని వివరించారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద అర్హులైన మహిళలకు ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు.

కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ సుభాన్ ఆధ్వర్యంలో సుమారు 36 మంది గర్భిణీలకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. హిమోగ్లోబిన్ తదితర పరీక్షలతో పాటు బీపీ, షుగర్ వంటి ఆరోగ్య సమస్యలపై పరీక్షలు చేశారు. సంక్రమణ, అసంక్రమణ వ్యాధుల లక్షణాలను గుర్తించి, అవసరమైన వారికి తదుపరి వైద్య సేవలు అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ బాలికలకు సరైన వయసులోనే వివాహం జరగాలని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. లింగ నిర్ధారణ చట్టవిరుద్ధమని, ఆడపిల్లైనా మగపిల్లైనా సమానమేనని గర్భిణీలకు అవగాహన కల్పించారు. బేటీ బచావో--బేటీ పడావో కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు.

ప్రతి నెల 9వ తేదీన నిర్వహించే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని తీసుకోవడంతో పాటు ఏఎన్‌ఎంలు సూచించే ఐరన్, కాల్షియం మాత్రలను క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు. గర్భధారణ సమయంలో రక్తహీనతను నివారించేందుకు వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు.అదేవిధంగా 108, 104, 102 వాహన సేవల గురించి గర్భిణీలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. రాజేష్ కుమార్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రవతి, హెల్త్ సూపర్‌వైజర్ సులోచి, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్ధనరావు, వి.హెచ్.సీ. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డీఎస్సీ 2025 ఉపాధ్యాయ నియామకాల్లో మెరిట్ లిస్టు ఎందుకు ప్రకటించలేదు

- మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి
- ఆళ్లగడ్డ పట్టణంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ
- మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చెయ్యాలి
- మాజీ ఎమ్మెల్యే గంగుల బిజెంద్రారెడ్డి

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 10 పల్లె వెలుగు






ప్రభుత్వ ఉద్యోగ నియామకాలన్నింటిలో మెరిట్ జాబితాను పారదర్శకంగా బయటపెట్టాలని, డీఎస్సీ--2025 ఉపాధ్యాయ నియామకాల్లో మెరిట్ లిస్ట్ ఎందుకు ప్రకటించలేదో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి ప్రశ్నించారు.


వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు డీఎస్సీ అక్రమాలు, నిరుద్యోగులకు జరిగిన అన్యాయంపై మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, యువజన విభాగం నాయకులు, నిరుద్యోగులు డీఎస్సీ అభ్యర్థులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ ర్యాలీ, మాజీ ఎమ్మెల్యే గంగుల నివాస కార్యాలయం నుండి ప్రారంభమై పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతను, నిరుద్యోగులను దారుణంగా మోసం చేసిందని మండిపడ్డారు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేసి ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతిని అమలు చేసి. డీఎస్సీ నియామకాలను నిజాయితీగా చేపట్టి ఉంటే మెరిట్ లిస్ట్ విడుదల చేయడానికి ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏంటని నిలదీశారు. “మా సవాల్‌ను స్వీకరించి మంత్రి నారా లోకేష్ తక్షణమే మెరిట్ లిస్ట్‌ను బహిర్గతం చేయాలి. స్పోర్ట్స్ కోటాలో ఏ ప్రాతిపదికన, ఏ మెరిట్ ప్రకారం ఉద్యోగాలు కేటాయించారో స్పష్టం చేయాలి” అని డిమాండ్ చేశారు. కష్టపడి ఉద్యోగాలు సాధించిన ప్రతిభావంతులైన అభ్యర్థులను తాము తప్పుపట్టడం లేదని, వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నామని... కానీ పారదర్శకత లేకపోవడం వల్లే నిజమైన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. డీఎస్సీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ వ్యవసాయం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, రాష్ట్ర వైకాపా మైనారిటీ నాయకులు షేక్ బాబులాల్, ఎంపీపీలు గజ్జల రాఘవేంద్ర రెడ్డి వీరభద్రుడు ,అమర్నాథ్ రెడ్డి, వైకాపా నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, నరసింహులు, పలచని మల్లికార్జునెడ్డి నిజాం వలి, మాదం చెన్నయ్య, గుర్రప్ప, నా సారీ వెంకటేశ్వర్లు వైస్ ఎంపీపీ నాసారీ లక్ష్మీనరసింహ ప్రసాద్, ఆరు మండలాల వైకాపా నాయకులు కార్యకర్తలు గంగుల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com

# ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా (ఎస్ ఐ ఆర్) 2026 నోటీసులు, హియరింగ్ పై అవగాహన కలిగి ఉండాలి.




- ప్రణాళిక ప్రకారం క్లెయిమ్స్ ,అబ్జెక్షన్స్ పూర్తి చేయాలి.
- 80,140 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టాలి.
- నోటీసు జారీ చేసిన తేదీ నుంచి కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండేలా హీరింగ్ తేదీ నిర్ణయించాలి.
- జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ --2026 పక్రియ విజయవంతంగా పూర్తి చేసిన బిఎల్ఓ అధికారులను జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా అభినందించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఆళ్లగడ్డ, శ్రీశైలం, నందికొట్కూరు, నంద్యాల, బనగానపల్లి, డోన్ నియోజకవర్గాల బి ఎల్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లు, ఈ ఆర్ ఓ, బి ఎల్ తో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ --2026లో భాగంగా నోటీసుల జారీ, హియరింగ్ పై సమీక్షశీచిన జిల్లా కలెక్టర్.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రచురణ పూర్తయినందున, తదుపరి దశలో క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించడంతో పాటు వాటిపై విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫారం-6, ఫారం-6ఏ, ఫారం-7, ఫారం-8 ద్వారా వచ్చే దరఖాస్తులను స్వీకరించి, వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించాలన్నారు.

జిల్లాలో మొత్తం 14,05,443 మంది ఓటర్లతో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ప్రారంభించగా, 12,25,937 మంది (87.23 శాతం) ఓటర్లు నిజమైన ఓటర్లుగా గుర్తించబడ్డారని తెలిపారు. మిగిలిన వారిని అబ్సెంట్, పర్మనెంట్‌గా ఇతర ప్రాంతాలకు తరలిన వారు, మరణించిన వారు, డూప్లికేట్ ఓటర్లు నమోదు కావడానికి ఆసక్తి లేని వారు అనే ఐదు కేటగిరీలుగా గుర్తించినట్లు వివరించారు.

*ఈ కేటగిరీల్లో చేర్చిన ఓటర్ల నుంచి అభ్యంతరాలు వచ్చే అవకాశం ఉన్నందున, ప్రతి అభ్యంతరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అటువంటి అభ్యంతరాలు వచ్చిన వెంటనే బి ఎల్ ఓ, ఏ ఈ ఆర్ ఓ స్థాయిలో నోటీసులు జారీ చేసి, విచారణ ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా 2002 ఓటర్ల జాబితాతో స్వయంగా లేదా కుటుంబ సభ్యుల ద్వారా మ్యాపింగ్ చేయలేని 6,067 మంది ఓటర్లు (0.43 శాతం) ఉన్నారని తెలిపారు. వీరందరికీ కూడా నోటీసులు జారీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మ్యాపింగ్ ప్రక్రియను ముందుగానే పూర్తి చేయడం వల్ల అధికారులపై పని భారం తగ్గుతుందని, ఆళ్లగడ్డ నియోజకవర్గం మ్యాపింగ్‌ను 100 శాతం పూర్తి చేసి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. నిజమైన ఓటర్లుగా గుర్తించిన 12,25,937 మందిలో 74,073 మంది ఓటర్ల డేటాలో లాజికల్ డిస్క్రిపెన్సీలు ఉన్నాయని తెలిపారు. మ్యాపింగ్ పెండింగ్‌లో ఉన్న 6,067 మందితో కలిపి మొత్తం 80,140 మందికి నోటీసులు జారీ చేసి విచారణ నిర్వహించాల్సి ఉందని చెప్పారు.*

ఒకవైపు నోటీసుల ప్రక్రియ, మరోవైపు క్లెయిమ్స్, అభ్యంతరాల పరిశీలన కొనసాగుతున్నందున అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఇప్పటికే నంద్యాల నియోజకవర్గంలో 5,182, బనగానపల్లెలో 3,051, డోన్‌లో 3,105 క్లెయిమ్స్ వచ్చినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో క్లెయిమ్స్, అభ్యంతరాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు.

ఎస్ ఐ ఆర్ షెడ్యూల్ ప్రకారం తుది ఓటర్ల జాబితా అక్టోబర్ 3న ప్రచురించాల్సి ఉందని, సీరియలైజేషన్, పోలింగ్ స్టేషన్ల మార్పులు, కంట్రోల్ టేబుల్స్ తదితర సాఫ్ట్‌వేర్ సంబంధిత ప్రక్రియలకు కూడా సమయం అవసరమవుతుందని తెలిపారు. సెప్టెంబర్ 28 వరకు వేచి ఉండకుండా, సెప్టెంబర్ 10 నాటికే నోటీసులు, క్లెయిమ్స్, అభ్యంతరాలు, డిస్క్రిపెన్సీలకు సంబంధించిన పనులను వీలైనంత వరకు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

### నోటీసుల జారీలో 7 రోజుల గడువు తప్పనిసరి

80,140 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసే సమయంలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నోటీసులో ఓటరు ఏ తేదీన, ఏ సమయానికి విచారణకు హాజరు కావాలో స్పష్టంగా పేర్కొంటూ హియరింగ్ షెడ్యూల్ ఇవ్వాలన్నారు.

సహజ న్యాయ సూత్రాలను పాటించేందుకు నోటీసు అందించిన తేదీ నుంచి కనీసం 7 రోజుల వ్యవధి ఉండేలా హియరింగ్ తేదీని నిర్ణయించాలని ఆదేశించారు. నోటీసు జారీ చేసిన వెంటనే మరుసటి రోజే విచారణకు షెడ్యూల్ చేయడం సరికాదని స్పష్టం చేశారు.

నోటీసులు జనరేట్ చేయడమే కాకుండా, అవి సంబంధిత ఓటరుకు వాస్తవంగా అందినట్లు కూడా నిర్ధారించుకోవాలని తెలిపారు. బి ఎల్ ఓ లు నోటీసులను అందజేసిన అనంతరం, నోటీసు డెలివరీకి సంబంధించిన ఆధారాలను సక్రమంగా అప్‌లోడ్ చేయాలని సూచించారు.

ఏ ఈ ఆర్ ఓ లు నోటీసులు జారీ చేసే సమయంలో నిబంధనలను కచ్చితంగా పాటించేలా ఈ ఆర్ ఓ లు వారికి తగిన మార్గదర్శకత్వం ఇవ్వాలని, ప్రతి దశను అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. నోటీసు జారీ, హియరింగ్ షెడ్యూల్, నోటీసు డెలివరీ, డెలివరీ ఆధారాల అప్‌లోడింగ్ వంటి ప్రతి ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు న్యాయం జరిగేలా, పారదర్శకంగా మరియు నిబంధనలకు అనుగుణంగా విచారణ ప్రక్రియను పూర్తి చేసి తుది ఓటర్ల జాబితా ప్రచురణకు సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు.

# మద్యం విక్రయాలపై నియంత్రణ ఏది..?

## ఏపీలో మద్యపానం పెరుగుతోంది.. బెల్ట్ షాపులను రద్దు చేయాలి: పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



పోరుమామిళ్ల , ఆగస్టు 10 ( పల్లె వెలుగు)ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం విక్రయాలు, మద్యపానం పెరిగిపోయాయని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆరోపించారు. బెల్ట్ షాపులు, హోటళ్లు, దాబాలు, కూల్‌డ్రింక్ షాపులు, హైవేల వెంట మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు.మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు, కార్లు, లారీలు, బస్సులు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ఎంతో ప్రేమతో పెంచి, తమ పిల్లలు భవిష్యత్తులో ప్రయోజకులవుతారని ఆశిస్తే, కొందరు యువత మద్యానికి బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.మద్యానికి డబ్బులు లేక ఇంట్లోనే దొంగతనాలకు పాల్పడటం, మద్యం సేవించి తల్లిదండ్రులపై దాడులు చేయడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. వివాహితులు మద్యం సేవించి భార్య, పిల్లలపై దాడులకు పాల్పడుతున్న ఘటనలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మద్యం దుకాణాల సంఖ్యను 4,380 నుంచి 2,934కు తగ్గించినట్లు నాగార్జున రెడ్డి తెలిపారు. అప్పట్లో మద్యం దుకాణాలు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే నిర్వహించేవారని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం దుకాణాలు, బార్ల సంఖ్య పెరిగిందని, ప్రభుత్వానికి మద్యం ద్వారా వచ్చే ఆదాయం కూడా భారీగా పెరిగిందని ఆరోపించారు.ప్రస్తుతం ఉదయం 6 గంటల నుంచే మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, రాత్రి 11 గంటల వరకు షాపులు తెరిచి ఉంటున్నాయని ఆయన విమర్శించారు. బెల్ట్ షాపుల విషయానికి వస్తే పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందని అన్నారు. ఎక్సైజ్ శాఖ, పోలీసులు మద్యం అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.అతిగా మద్యం సేవించడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తి చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారని, ముఖ్యంగా కాలేయం, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని తెలిపారు. మద్యం కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతీస్తుందని అన్నారు.ఇప్పటికైనా మహిళలు మేల్కొని గతంలో మాదిరిగా ఉద్యమించి బెల్ట్ షాపుల రద్దు కోసం పోరాటం చేయాలని నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా అందరూ కలిసి మద్యం నియంత్రణ కోసం పోరాడాలని, మన కుటుంబ సభ్యులను మనమే కాపాడుకోవాలని ఆయన కోరారు.

# వక్ఫ్ ఆస్తులను వాణిజ్యపరంగా అభివృద్ధి చేసి ఆదాయం పెంచుతాం

- ఆక్రమణలను సహించేది లేదు.. అమ్మకాలు, కొనుగోళ్లు చెల్లవు
- కర్నూలులో వక్ఫ్ బోర్డు జోనల్ కార్యాలయం ఏర్పాటు
- ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ ప్రకటన




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తులను పరిరక్షించి, వాణిజ్యపరంగా అనుకూలమైన భూములను అభివృద్ధి చేయడం ద్వారా వక్ఫ్ బోర్డుకు శాశ్వత ఆదాయ వనరులు సమకూర్చడమే ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ స్పష్టం చేశారు. సోమవారం కర్నూలు జిల్లాలో పర్యటించిన ఆయన, పలు వక్ఫ్ ఆస్తులను స్వయంగా పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

### అభివృద్ధి -- ఉపాధి కల్పన:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వక్ఫ్ ఆస్తులను డిజిటలైజ్ చేస్తున్నామని చైర్మన్ తెలిపారు. కర్నూలులో పరిశీలించిన ప్రాంతాల్లో షాపింగ్ మాల్స్, ఫంక్షన్ హాళ్లు, గోల్డ్ సౌక్ వంటి వాణిజ్య ప్రాజెక్టుల అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వ్యక్తులు, సంస్థలకు దీర్ఘకాలిక లీజుకు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని, దీని ద్వారా బోర్డుకు ఆదాయం పెరగడమే కాకుండా స్థానికంగా ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు.

### ఆస్తుల విక్రయాలు చట్టవిరుద్ధం:

వక్ఫ్ భూములు దేవుని పవిత్ర ఆస్తులని, వాటిని అమ్మడానికి లేదా కొనుగోలు చేయడానికి ఎవరికీ హక్కులు లేవని హెచ్చరించారు. తక్కువ ధరకు వస్తున్నాయని వివాదాస్పద భూములను కొని ఇబ్బందులు పడవద్దని ప్రజలకు సూచించారు. ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై తీవ్ర చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

### కీలక నిర్ణయాలు -- ముఖ్యాంశాలు:

జోనల్ ఆఫీస్: కర్నూలు కేంద్రంగా నంద్యాల తదితర ప్రాంతాలకు సేవలు అందించేలా, శంషియా మసీదు కాంప్లెక్స్ సమీపంలో త్వరలోనే వక్ఫ్ బోర్డు జోనల్ కార్యాలయం ఏర్పాటు చేస్తాం.
కార్పొరేట్ విద్య: పేద ముస్లిం విద్యార్థులకు వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నారాయణ, చైతన్య వంటి ప్రముఖ సంస్థల్లో రెసిడెన్షియల్ విద్యనందిస్తాం.
డిజిటలైజేషన్: గతంలో 64 వేల ఎకరాలుగా ఉన్న రికార్డులను ప్రస్తుతం 81 వేల ఎకరాల మేరకు గుర్తించి డిజిటలైజ్ చేశామని, తెలంగాణ నుంచి రావలసిన 4,800 ఫైళ్లను తెప్పించామని వెల్లడించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్, వక్ఫ్ బోర్డు సీఈవో యాకుబ్ ఖాజీ, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సభిహ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు



నందవరం పల్లె వెలుగు ఆగస్టు 10 నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం తెలుగుదేశము పార్టీ అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలు గురించి సంక్షేమం గురించి తెలుగు దేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి గురించి మహిళలకు తెలుగు దేశం పార్టీ ఇస్తున్న ప్రాధాన్యత గురించి చెప్పడం జరిగింది. అదే విధంగా స్త్రీ లను నారీ శక్తి గా తీర్చిద్దిదే విధంగా ముఖ్య మంత్రి వర్యులు చేపడుతున్న కార్యక్రమాలు గురించి మహిళలను వ్యాపార వేతలుగా చేపడుతున్న కార్యక్రమాలు గురించి ఇంటి ఇంట కార్యక్రమములో చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న అదేవిధంగా టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

# కూటమి రెండేళ్ల పాలన అభివృద్ధి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల కాలంలో సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా పరుగులు తీయించి ప్రజల్లో నమ్మకాన్ని పెంచిందని పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి తెలిపారు. సోమవారం కల్లూరు అర్బన్ పరిధిలోని 34వ వార్డు పార్థ గ్రాండ్ హోటల్ సమీప కాలనీలు, అలాగే 36వ వార్డు పరిధిలోని రాజీవ్ గృహకల్ప, పెద్దపాడు గ్రామాల్లో '2 ఏళ్ల నమ్మకం--అభివృద్ధి--సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి స్వయంగా పాల్గొని ప్రజలకు కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. రూ. 1.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన: ఇంటింటి ప్రచారం అనంతరం కల్లూరు, పెద్దపాడు ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు: 36వ వార్డు: కోడుమూరు మెయిన్ రోడ్డు నుండి రాజీవ్ గృహకల్ప వరకు రూ. 65 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు భూమిపూజ నిర్వహించారు. ఎద్దపాడు గ్రామం: మూల గేరి ప్రాంతంలో రూ. 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వార్డులు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. పాల్గొన్న ముఖ్య నాయకులు: ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ లోకేశ్వర రెడ్డి, శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యురాలు శివమ్మ, 34వ వార్డు నాయకులు పియు మాదన్న, జవ్వాజి గంగాధర్ గౌడ్, భాస్కర్ గౌడ్, ధాకేష్ గౌడ్, వెంకటేశ్వర రెడ్డి, రఫీ, కిరణ్, డివి చంద్రలతో పాటు 36వ వార్డు ఇన్‌ఛార్జ్ తిరుమలేశ్వర రెడ్డి, పెద్ద బీచుపల్లి, చిన్న బీచుపల్లి, నాగరాజు, కూటమి నాయకులు, సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.